# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 31, మే 2023 | 16 పేజీలు


టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 ప్రిలిమినరీ

# పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి



2లో...

**జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

*కరీంనగర్ ప్రభాతవార్త:* జిల్లాలో టిఎస్ పిఎస్‌సి గ్రూప్ 1 ప్రీలిమనరీ పరీక్షను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్రష పబ్లిక్ సర్వీస్ కమిషన్, గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ, ఏర్పాట్లపై చీఫ్ సూపర్డెంట్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం విజయవంతంలో..

# ఆర్పీల పాత్ర కీలకం

వివరాలు 2 లో..

రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**-కంటి వెలుగు విజయవంతానికి కారకులు రిసోర్స్ పర్సన్స్**



*కరీంనగర్ ప్రభాతవార్త:* ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం విజయవంతంలో రిసోర్స్ పర్సన్స్‌ల పాత్ర కీలకమని రాష్ట్రష బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళ రిసోర్స్ పర్సన్స్, వివోలకు తన సొంత ఖర్చుతో చీరలు పంపిణీ చేసిన మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం పురస్కరించుకొని సొదరుడిగా ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు 221 మందికి ఇందులో 169 మంది మహిళా రిసోర్స్ పర్సన్స్, 52 వివోలకు చీరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

2 లో..



2 లో..

# దశాబ్ది ఉత్సవాలను పకడ్బందీగా.... నిర్వహించాలి

**రైతు వేదికల కేంద్రంగా రైతు దినోత్సవం నిర్వహణ**

*కరీంనగర్ ప్రభాతవార్త:* మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్రష అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల నిర్వహణపై వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, ఇరిగేషన్, సహకార, పశుసంవర్ధక శాఖ, పౌర సరఫరాల శాఖ, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

2 లో..

# శాంతిభద్రతల పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి

జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

*జగిత్యాల జిల్లా,ప్రభాతవార్త :* శాంతిభద్ర పరిరక్షణ అందరి బాధ్యత అని జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు



# నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసు



**-కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు**

**-విత్తన ఉత్పత్తి కేంద్రాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్, అధికారులు**

*మానకొండూర్, ప్రభాతవార్త :* నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని, రైతులను మోసం చేస్తే సహించేదే లేదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు అన్నారు.

# ప్రజావాణి' ధరఖాస్తులపై అధికారుల చిన్నచూపు

9వ పేజీలో...



- ఇప్పటికి పరిష్కారం కాని అనేక సమస్యలు
- జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ప్రతి అర్జిదారుని సమస్యపై ప్రత్యేక దృష్టి
- సమస్యల పరిష్కారంలో కొందరు జిల్లా అధికారులు విఫలం
- ప్రజావాణిలో 70 శాఖల అధికారులు పాల్గొనాలి
- ప్రతి వారం 6 నుండి 20 మంది జిల్లా అధికారులు ప్రజావాణికి డుమ్మ




# ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో విజయవంతంలో ఆర్పీల పాత్ర కీలకం

కరీంనగర్ ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్య క్రమం విజయవంతంలో రిసోర్స్ పర్సన్స్‌ల పాత్ర కీలకమని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళ రిసోర్స్ పర్సన్స్, వివోలకు తన సొంత ఖర్చుతో చీరలు పంపిణీ చేసిన మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోదరుడిగా ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు 221 మందికి ఇందులో 169 మంది మహిళా రిసోర్స్ పర్సన్స్, 52 వివోలకు చీరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంలో రిసోర్స్ పర్సన్స్‌ల పాత్ర కీలకమని అన్నారు. మహిళలు లేని దినోత్సవమే లేదని, ప్రతిరోజు మహిళా దినోత్సవమే అన్నారు. ఎక్కడ మహిళాలు గౌరవించబడతారో అక్కడ ముక్కోటి దేవతలు కొలువై ఉంటారన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు రిసోర్స పర్సన్స్‌కు రూ.200



గౌరవ వేతనం ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత నాలుగు వేలకు పెంచడం జరిగిందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు జరుగుతుందన్నారు. రిసోర్స పర్సన్స్‌ల గౌరవాన్ని తెలంగణ ప్రభుత్వం పెంచించిందన్నారు. సమైక్య పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నోచుకోక ఆమడ దూరంలో నిలిచందని, వారి పాలనలో గుంతల రోడ్లు ఉండేవని, తలపున మానేరు జలాశయం ఉన్న తాగునీటి కోసం నీటి ట్యాంకుల వద్ద బిందెలతో నిలబడ్డారని, కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు ఉండేవిన అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక స్వయం పాలనలో ఈ కష్టాలన్నింటికి కేసీఆర్ చెక్ పెట్టారని, నగరంలో కోట్లాది రూపాయల వెచ్చించి సుందరమైన రోడ్లు నిర్మించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కరీంనగర్‌లో ప్రతి నిత్యం నేటి సరఫరా చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చేశామన్నారు. సమైక్య పాలనలో కరీంనగర్ ఎలా ఉంది, 8 సంవత్సరాల స్వయం పాలనలో కరీంనగర్ ఎలా ఉందో ఒకసారి ఆలోచించాలని మంత్రి తెలిపారు. మన పిల్లల భవిష్యత్తు బాడుగండాలంటే కేసీఆర్ రావాలన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్‌కు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, హరిశంకర్, ఎంపీటీసీ టి.లక్ష్మయ్య, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జడ్పిటిసి పిట్టల కరుణ, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలి

కరీంనగర్ ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి రోజూ నిర్వహించు కార్యక్రమాలను ప్రజాప్రతినిధుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని, కార్యక్రమం మొదలు నుంచి ముగింపు వరకు ప్రతి అంశాన్ని ముందుగా ఎవరు, ఏ కార్యక్రమాలు నిర్వహించాలి అనే అంశం నిర్ధారించుకొని, విధులను కేటా యించు కొని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ప్రశాం తంగా కార్యక్రమం విజయవంతం పూర్తి చేయా లని, కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వ హించాలని తెలిపారు. ప్రతి కార్యక్రమంతో పాటు, ప్రత్యేకంగా జూన్ 3న రైతు దినోత్సవం, జూన్7న సాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 76 రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించాలని, కార్యక్రమానికి రైతువేదికలను శుభ్రం చేసి మామిడి తోరణాలు, పూలతో అలకరించాలని, ఎంపీడీఓ, ఎంపీఓ, తహసిల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు పర్యవేక్షించాలని, కార్యక్రమ నిర్వహణ గురించి పాంప్లెంట్స్ ద్వారా తెలియజేయాలని అన్నారు. రైతు వేదికలను చేరుకోవాలని, వ్యవసాయ శాఖలో సాధించిన ప్రగతి గ్రామాల వారీగా రైతులకు తెలియజేయాలని, రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ మొదలగు వివిధ పథకాల ద్వారా ప్రతి రైతుకు జరుగుతున్న లబ్ధి యాసంగిలో ముందస్తు సాగు ప్రణాళిక, ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడలపై ప్రొజెక్టర్ల ద్వారా, పథకాల ద్వారా లబ్ధిపొందిన రైతులు,



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లభించిన సమృద్ధిగా అందుతున్న నీరు తదితర అంశాలపై స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. రైతు వేదికల వద్ద బ్యానర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతుబంధు సమితి సభ్యులతో సమన్వయం చేసుకుంటూ రైతులను సమీకరించాలని, క్లస్టర్ వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని, రైతు వేదిక దగ్గర ఏర్పాట్లు ప్రత్యేకంగా పరిశీలించాలని, పరిసరాల పరిశుభ్రత, భోజన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ఎక్కడా తోపులాటలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ తెలిపారు. భోజనం సుచి, శుభ్రలతో రుచిగా ఉండాలని అన్నారు. జూన్ 7న సాగునీటి దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వేడుకలు నిర్వహించాలని, సాగునీటి రంగంలో సాధించిన విజయాలు ఘనంగా చాటాలని కలెక్టర్ తెలిపారు. జూన్ 8న నిర్వహించు ఊరూరా చెరువుల పండుగ కోసం ప్రజాప్రతినిధులను సంప్రదించి ప్రతి గ్రామంలో పెద్ద చెరువు ఎంపిక చేయాలని, చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంచుకోవాలని, దశాబ్ది వేడుకల ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫీ రికార్డు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, గరిమ అగర్వాల్, శిక్షణ జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, ఈఈ ఇరిగేషన్ శివ ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, పిడి ఆత్మ ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ I ప్రిలిమనరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

కరీంనగర్ ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో టిఎస్ పిఎస్‌సి గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్షను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ, ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెంట్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 11 ఆదివారం జరిగే గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్షల నిర్వహన కోసం జిల్లాలో 16829 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వీరి కోసం 34 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, విద్యుత్, త్రాగునీరు తదితర సౌకర్యాలు ఉండేలా సరి చూసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి సక్రమంగా పనిచేసేలా చూడాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ఫోన్లకు అనుమతి లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, శిక్షణా జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రాజ్యలక్ష్మి, తహసిల్దార్లు కనుకయ్య, సుధాకర్, నారాయణ, చీఫ్ సూపరిండెంట్లు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్ర పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి

జగిత్యాల జిల్లా,ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి** శాంతిభద్ర పరిరక్షణ అందరి బాధ్యత అని జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో చేపట్టబోయే కార్యక్రమాలు జరిగే ప్రదేశాలను మంగళవారం పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్.ఈ సందర్భంగా జూన్ 4వ తేది ఆదివారం సురక్షా దినోత్సవం సందర్భంగా కొత్త బస్టాండ్ నుండి టవర్ సర్కిల్,చౌరస్తా మీదుగా జరిగే పెట్రోలింగ్ కార్స్,బ్లూ క్లాట్స్,వెహికిల్స్‌తో ర్యాలీ ప్రదేశాలను,మున్సిపల్ పార్కు దగ్గర ఏర్పాటు చేసి సభ ప్రాంగణం,అదే రోజు సాయంత్రం సుమంగళి గార్డెన్‌లో జరిగే కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.జూన్ 12వ తేది సోమవారం తెలంగాణ రన్ మినీ స్టేడియంలో నుండి పార్కు వరకు జరిగే కార్యక్రమానికి సంబంధించి చేయవలసిన ఏర్పాట్లును పరిశీలించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 2వ తేదిన అమరవీరుల స్మారక స్థూపం పార్క్ ప్రారంభించనున్న దృష్ట్యా భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట డిఎస్పీ ప్రకాష్,టౌన్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు,రూరల్ సిఐ ఆరిఫ్ అలీ ఖాన్,ఆర్ఐలు వామనమూర్తి,నవీన్,ట్రాఫిక్ ఎస్సై రామ్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసు

మానకొండూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి** నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని, రైతులను మోసం చేస్తే సహించేదే లేదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని నూజివీడు విత్తన ఉత్పత్తి కేంద్రాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో నిల్వ ఉంచిన విత్తనాలతో పాటు ప్యాకింగ్ తీరును, విత్తనాల నిల్వల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పంటల దిగుబడిలో ఎలాంటి నష్టాలకు గురికాకుండా ఉండేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీస్ కమీషనర్ విత్తన ఉత్పత్తి కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ కేంద్రంనుండి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు ఎలాంటి దిగుబడులు సాధించారనే విషయాన్ని రైతులకు సిపి ఫోన్ చేసి నేరుగా అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు కలిగిన విత్తనాలు మాత్రమే రైతులు కొనుగోలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే వ్యాపారులపై పీడియాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనమేరకు రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.



తక్కువ ధరకు లభిస్తున్నాయనే ఉద్దేశంతో ప్యాకింగ్, బార్‌కోడింగ్ పరిశీలించి అనుమానస్పదంగా ఉండే విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. విత్తన ఉత్పత్తి కేంద్రాల నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, కాలం గడువు ముగిసిన విత్తనాలను విక్రయించ కూడదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు పంటల సాగులో ఎలాంటి నష్టాలకు గురికాకుండా ఉండేందుకు పోలీస్, వ్యవసాయ, రెవెన్యూశాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నామని చెప్పారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోయే బదులు పంటల సాగు ప్రారంభంలో నిపుణులను సంప్రదించి వారి సూచనల ప్రకారం కొనుగోలు చేసి అధిక దిగుబడులను సాధించాలన్నారు. దిగుబడి సాధనలో ఆశించిన స్థాయిలో విఫలమైన నష్టపోవద్దని చెప్పారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమసంహార మందులను విక్రయించే వ్యాపారులు, మధ్య దళారీలు, ఏజెన్సీల నిర్వాహకులపై కేసులను నమోదు చేస్తామని స్పష్టం చేశారు. తీవ్రతను బట్టి నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను విక్రయించే వారికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఫోన్ నంబర్ 8712670760, ఇన్స్పెక్టర్ నంబర్ 8712670708లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచి నగదు పారితోషికాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విజయసారథి, ఇన్స్పెక్టర్ సృజనరెడ్డి, రవికుమార్, మానకొండూర్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో నూతన నిర్మాణాలు అక్రమమ సక్రమమా

- ఆందోళన చేస్తున్న ప్రతిపక్షాలు పెదవి విప్పని మండల స్థాయి నాయకులు
- ప్రజల అనుమానాలు నివృత్తి చేయాల్సిన అధికారులు చుప్ గప్ చుప్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ పట్టణంలో జరుగుతున్న నూతన నిర్మాణాల విషయంలో గత కొద్ది రోజులుగా ప్రతిపక్షాలు ఆందోళన చేస్తూ అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న పాలక వర్గం కదల లేదు. అధికార పక్ష మండల స్థాయి నాయకులు స్పందన లేదు. అధికారులైతే చుప్ గప్ చుప్ అనే పరిస్థితులు నెలకొనడంతో జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న పట్టణ ప్రజలు అసలు సర్పంచ్ భర్త నిర్మిస్తున్న నిర్మాణం అక్రమమ, సక్రమమా అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎందుకంట రాద్ధాంతం జరుగుతంది. టవర్ ఎక్కాల్సిన అవసరం ఎందుకొచ్చింది. ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే ఎట్టకేళకు పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేస్తామని అధికారులు చెప్పడం, అధికారుల స్పందనను నిరసిస్తూ ప్రతిపక్షాలు పట్టణ బంద్‌కు పిలుపునివ్వడం, అయినను రాత్రికి రాత్రి నిర్మాణాలు చేసే పరిస్థితి ఎందుకొచ్చిందో అధికార పార్టీ మండల నాయకులు ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సర్పంచ్ సుమతి అక్రమ నిర్మాణాల విషయంలో ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చినా ప్రతిపక్షాలు సంతృప్తి చెందకపోగా, అనవసరంగా మంత్రి కెటిఆర్ పేరుకు మచ్చ తెస్తున్నారని సొంత పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులే మదన పడుతున్నారు. ఇది ఇలా ఉండగా మంగళవారం ఇదే విషయమై జిల్లెల్ల ఉపేందర్, మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతితో కలిసి జిల్లా పంచాయతీ అధికారి రవీందర్‌కు ఫిర్యాదు చేయడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అక్రమ నిర్మాణమా, సక్రమ నిర్మాణమా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## నిరుపేద పెళ్లికూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ముప్పిరి గ్రామానికి చెందిన పూరెల్ల తిరుపతి కూతురు నిక్షితకు వివాహాము నిశ్చయముగా నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందించాలని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి కెసిఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యక్షుడు బింగి రాజు సుల్తానాబాద్ కౌన్సిలర్ బాబురావు చేతుల మీదుగా పెళ్లికూతురికి ఐదువేల ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు ఎందరో నిరుపేదలకు ఆర్థిక సాయం అందిస్తూ నా కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించిన బొద్దులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం గ్రామశాఖ అధ్యక్షుడు ముత్యాల దేవయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాయనవేని శ్రీనివాస్,జిల్లా నాయకుఎడు బొద్దుల సాయినాథ్,పూరెల్ల మల్లేశం,భూసారపు శ్రీనివాస్,కచ్చు రాయుడు,నాగరాజు,పిట్టల నరేష్,మహేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్‌బాబు 54వ జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్‌లో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 54వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యోగులచే కేక్ కట్ చేయించి, స్వీట్లు పంపిణీ చేశారు. గని ఉద్యోగులకు ఉచితంగా క్యాంటీన్‌లోని వడ, టిఫిన్‌తోపాటు ఛాయ్‌ను అందించారు. కార్యక్రమంలో గని ఫిట్ సెక్రటరీ గునిగంటి వెంకటస్వామి గౌడ్, మనోహర్ వర్మ, చిట్టవేన శ్రీనివాస్ యాదవ్, సిహెచ్.వెంకటేష్, కంచర్ల మురళీ, పల్లెర్ల చంద్రయ్య, రజాక్, పెట్టెం రాజమౌళి, సమ్మయ్య, సంజీవ్, మాజీ సర్పంచ్ కుందారపు బాపు, పాండు, శంకర్, పూర్ణ, శ్రీనివాస తదితరులున్నారు.

## పద్మశాలి కులదైవం భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టా

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలకేంద్రంలో మంగళవారం పద్మశాలి కులదైవమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టాం మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి బస్టాండ్ మీదుగా భక్త మార్కండేయ ఆలయం వరకు శివభక్త మార్కండేయ స్వామి విగ్రహాలతో శోభాయ మానంగా మహిళలు మంగళహారతులతో, కోలాటం మేళాలతో శోభయాత్రతో చేరి విగ్రహాలకు జలాభిషేకం చేశారు. పురోహితులు నిట్టూరి సురేష్ శర్మ,నిట్టూరి అంబరీష్ శర్మ, శ్రవణ్ కుమార్,శ్రీనివాస శర్మల వేద స్వస్తి



మంత్రములతో మహాగణపతి పూజ పుణ్యాహావచనం,యజ్ఞం శాల ప్రవేశం,అఖండ దీపారాధన,నవగ్రహ,వాస్తు,యోగిని,క్షేత్రపాలకాది సహిత సర్వతో భద్ర మండల దేవతా స్థాపనములు,జలాభిషేకము తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడేపు శ్రీదేవి రాజు,పద్మశాలి కుల సంఘం మండల అధ్యక్షుడు సబ్బనీ రాజమల్లు,జిల్లా ప్రచార కార్యదర్శి ఓడ్నాల శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు గోలి సుధాకర్,ఉత్సవ కమిటీ నాయకులు చేరాల శంకర్,ఆడేపు శ్రీనివాస్,ఓడ్నాల రాజయ్య,గోలి రంగయ్య, గూట్ల రాజమౌళి,గోలి శ్రీనివాస్,బైరి కుమార్,గోలి శ్రీకాంత్, మహేష్, తరుణ్, శ్రీనివాస్, రమణయ్య, సంతోష్, వెంకటేశం, సాయిలు, కేశవులు, రాజు, రమేష్, నరసయ్య, సంపత్, రాజ్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ
- ఘనంగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి, ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మంగళవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ద్వారా 50 మందికి పైగా రక్తదానం చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించి అక్కడ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు శ్రీధర్‌బాబు కృషి ఎనలేని అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మంథని నియోజక వర్గంను శ్రీధర్‌బాబు ఎంతగానో అభివృద్ధి



పరుస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో కర్ణాటక తరహాలో తెలంగాణ లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మరింత కృషి చేయాలని అన్నారు. ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదువులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, ఎన్ఎస్‌యుఐ నాయకులు లక్ష్మణ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ గౌడ్, ఇనుముల ప్రదీప్ కుమార్, తూటి రఫీ, ప్రభాకర్, బక్కతట్ల కుమార్, గాదం శ్రీనివాస్, చంద్రమౌళితోపాటు పలువురు పాల్గొన్నారు.

## నిరుపేద దళిత కుటుంబాలకు దళిత బంధు వర్తింపజేయాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ప్రతి నిరుపేడ దళిత కుటుంబానికి ప్రభుత్వం దళిత బంధు ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ అంబేద్కర్ సంఘము నాయకుడు మార కిషోర్ అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం దళితున్ని సీఎం చేస్తానని చెప్పడంతో పాటు దళితులకు మూడెకరాలు ఇస్తానని మాట ఇచ్చిందని ఎక్కడ కూడా అమలు కాలేదు అన్నారు. ప్రస్తుత ఇచ్చే దళిత బంధు 10 లక్షలు మూడెకరాల భూమి ఇస్తానని ప్రకటించిన బిఆర్ఎస్ ప్రభుత్వం భూమికి బదులు దళిత బంధు 20 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలి అన్నారు. ఈ నియోజకవర్గంలో దళితుల జనాభాలో నిరుద్యోగులు, మహిళలు,పేదలను ప్రభుత్వ గుర్తించి దళిత బంధు ఇవ్వాలి అన్నారు. దలిత బంధు పథకమును ఇష్టానుసారంగా ఎంపిక చేయకుండా నియోజకవర్గంలో కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా దళిత బంధు అందులో లబ్ధిదారులను ఎంపిక చేయాలి అన్నారు. ఎంతోమంది దళిత నిరుపేదలు భూములు జాగలు లేక ఉపాధి హామీ పనులకు పోతున్నారని అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం కలెక్టర్ ద్వారా ఎన్నుకున్న కమిటీతో దళిత బంధు అర్హులను ఎంపిక చేయాలి అన్నారు. దళితుల సమస్యకుల కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు చేశామని మళ్లీ దళితుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వచ్చాను అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఉన్ని తిరుపతి,దాసరి రామచంద్రం,చెవుల రాజమల్లు,చెవుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఎల్లారెడ్డిపేట సిఐ మొగిలి**

గంభీరావుపేట, ప్రభాతవార్త :




సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట సిఐ మొగిలి ప్రజలకు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు మీ కోసంలో భాగంగా గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామపంచాయతీ ఆవరణలో వివిధ రకాల సమాజిక సమస్యలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..ప్రజలు సైబర్ నేరాలపట్ల సామాజిక మాధ్యమాలలో నకిలీ ఉద్యోగ ప్రకటనలు చూసి మోసపోవద్దని, ఎవరైన బాధితులు సైబర్ నేరానికి గురైన పక్షంలో తక్షణం స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించాలని కోరారు. ప్రలి ఒక్కరూ రోడ్డు బధ్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని, ఎవరైన గుట్కాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తై వెంటనే పోలీసులకు సమాచారం తెలపాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వ్యక్తులు కనిపించినచో పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఎవరైన మొబైల్ పొగోట్టుకునప్పుడు సిఇఐఆర్ అపిక్లెషన్ సద్వినియోగంపై అవగాహన కల్పించారు. తమ స్వంత ఖర్చులతో సిసి కెమోరాలు ఏర్పాటు చేసుకుంటామని సిఐకి గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్తులను సిఐ అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్, ఏఎస్సై ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌సి రాజేందర్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**- తబితాలో, ఖని చౌరస్తాలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు**



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలో మాజీ మంత్రి, ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గోదావరి ఖని ప్రధాన చౌరస్తాలో 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కానింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంచారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ పార్టీ బలోపేతం చేయడానికి అ హర్నిసలు కృషి చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనునిత్యం పరితపించే నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలున్నారు. అదేవిధంగా రామగుండం పట్టణంలోని తబితా ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.తాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి పంచారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆలోచనా విధానంతోని ముందుకెళ్తూ వారి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జెండాద ఎగురడం ఖాయమని అన్నారు. స్వర్గీయ శ్రీపాద రావు ఆశయాలు కొనసాగించేందుకు మంథని ఎమ్మెల్యే శ్రీధంబాబు నాయకత్వంలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా అందరం కలిసికట్టుగా పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈదు నూరి హరిప్రసాద్, అప్పాసి శ్రీనివాస్, సింగం కిరణ్ గౌడ్, ఆర్కుటి రాజమల్లు, శెట్టి సతీష్, ఎండిఆఫ్సర్, సాదు రమేష్, ఎండి.జబ్బార్, హీరా లాల్, నంది సాగర్, ఎండి. గౌస్‌బాబా, ఎండి. యూసుఫ్, ఆవుల గోపాల్ యాదవ్, చిలుక రామ్మూర్తి, గట్టు శ్రీనివాస్, ఈదునూరి వెంకట్ తదితరులున్నారు.

అదేవిధంగా గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఐఎన్‌టియుసి ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను నిర్వహించగా, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, లక్ష్మిపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, ఆరెపల్లి శ్రీనివాస్, పోచయ్య, మహేష్‌బాబు, సాగర్, నాగరాజు, జగన్మోహన్, సత్యనారాయణ, మనోహర్, అల్లావుద్దీన్, రమేష్, గణపతి, దామోదర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి ప్రెస్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

**- జిల్లా కలెక్టర్‌కు టియుడబ్ల్యూజె (ఐజెయు) వినతి**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లా కేంద్రంలో ప్రెస్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో సొంతంగా ప్రెస్ భవన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అద్దె భవనంలో క్లబ్ నిర్వహించాల్సి వస్తున్నదని అన్నారు. 2017లో రైల్వే స్టేషన్ సమీపంలో అప్పటి జిల్లా కలెక్టర్ స్థలం కేటాయించడంతో మాజీ ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ భాను ప్రసాద్ రావులు నిధులు కేటాయించడంతో భూమి పూజ కూడా జరిగిందని అన్నారు. ఆ తరువాత దేవాదాయ శాఖ నోటీసులతో అది నిలిచిపోయిందని తెలిపారు. కలెక్టరేట్ సమీపంలో సర్వే నెంబర్ 129లో ప్రభుత్వ భూమి ఉందని, అక్కడ 10గుంటల స్థలాన్ని ప్రెస్‌భవన్, కమ్యూనిటీ హాల్, టియుడబ్ల్యూజె (ఐజెయు) కార్యాలయానికి కేటాయించాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు విన్నవించామని చెప్పారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలను సిఎల్‌ఆర్‌కు పంపిస్తామని చెప్పారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చంద్రమొగిలి, కార్యవర్గ సభ్యుడు ఆరెల్లి మల్లేష్, మండల శాఖ అధ్యక్షుడు వీరమల్ల విద్యా సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, బెజ్జంకి నరేష్, కుమ్మరి ముకేష్, కలవేన రాజేందర్, చేగొండ రవికుమార్ పాల్గొన్నారు. అలాగే యూనియన్‌కు మద్దతుగా టిఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ ప్రెస్ భవన్‌కు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి ఎంపీపీ స్రవంతి


ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎలిగేడు ఎంపీపీ తనుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర దశాబ్ది వేడుకల సన్నాహక సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలని సూచించారు. 21 రోజులపాటు నిర్వహించే ఉత్సవాలను అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్య, ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,తహసీల్దార్ నాగరాజమ్మ,ఎంపీవో అనిల్‌రెడ్డిలతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన మటపల్లి గీత అనే మహిళ ఇటీవల మృతిచెందగా, మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ చలిగంటి సంపత్, పీసీసీ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి గట్టు శ్రీధర్, జిల్లా నాయకుడు దేవయ్య, మండల కో ఆర్డినేటర్ గసిగంటి సంపత్, గట్టు రవి, యాసర్ల శ్రీనివాస్, మణికంఠ, సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో ప్రజలతో కలిసి డాక్టర్ సత్యనారాయణ టీ తాగుతూ ప్రజా సమస్యలను అడిగి నేరుగా తెలుసుకున్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కష్టాలు తీరనిఉన్నాయని కవ్వంపల్లి అన్నారు.




## భారీ వర్షానికి కుప్పకూలిన పెంకుటిళ్లు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని నివాసముండే తీర్థాల మల్లయ్యకు చెందిన పెంకుటిళ్లు మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కుప్పకూలింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా బలమైన గాలులు వీస్తూ, భారీ వర్షం కురవడంతో ఆ పెంకుటిళ్లు తడిసి ముద్దయ్యి ఒక్కసారి భారీ శబ్దంతో కూలిపోయింది. అయితే ఆ పెంకుటింట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు మల్లయ్య కోరాడు.

## మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో స్థానిక జిఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో మహిళలకు వివిధ ఆటల పోటీలను మంగళవారం నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియా సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. విజేతలకు ఈ నెల 5న జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో జరిగే వేడుకల సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, సీనియర్ పవో బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, సేవా కో ఆర్డినేటర్ తిరుపతి తదితరులున్నారు.

## రోడ్లపై మొక్కలు నాటి నిరసన తెలిపిన డివైఎఫ్ఐ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి గోదావరిఖని ప్రధాన 100 పీట్ల రోడ్లు వర్షపు నీటితో చెరువులను తలపిస్తుందని, ఇది పూర్తిగా అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్ అన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా 100 ఫీట్ల రోడ్డుపై నీటి కుంటలలో మొక్కలు నాటుతూ ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి ఫుట్ పాత్, 100 ఫీట్ల రోడ్డు మీద వర్షపు నీరు నిల్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వెంటనే చేయాలని ఈ సందర్భంగా వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్, ఈస్ట్ ఏరియా కన్వీనర్ క్రిష్ణ కుమార్ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

# రైతులకు, జిలుగు, జనుము విత్తనాలు పంపిణీ

### చేసిన బుగ్గారం మండల ఎంపిపి, జెడ్పిటిసి రాజమణిరాజేంధర్

*బుగ్గారం,ప్రభాతవార్త :*
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సోదరులకు సబ్సిడీపై జీలుగ, జనుము, విత్తనాలను పంపిణీ చేసిన బుగ్గారం మండల ఎంపిపి, జెడ్పిటిసి బాధినేని రాజమణి-రాజేంధర్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానా కాలం పంటలు వేసే ముందు,భూసారం పెంచేందుకు ప్రతియేటా రైతులకు పచ్చిరొట్ట ఎరువులుగా ఉపయోగపడే జీలుగ,జనుముల విత్తనాలు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో



పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో బుగ్గారం మండల వైస్ ఎంపిపి సుచేందర్, ఉప సర్పంచ్ రామ కృష్ణ, రైతుబంధు మండల కో కన్వీ నర్ సత్య నారా య ణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రెహ్మాన్, విద్య కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్, వార్డు సభ్యులు నక్క జితేందర్, సర్పంచులు, ఎంపి టిసిలు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొండయ్య యాదవ్

*జగిత్యాల,ప్రభాతవార్త :*



యాదవ హక్కుల పోరాట సమితి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా బత్తుల కొండయ్య యాదవ్‌ను నియమిస్తూ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొక్కెర మల్లేష్ యాదవ్ నియమించారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల జిల్లాలో యాదవ హక్కుల పోరాట సమితి విస్తరణలో భాగంగా యువజన విభాగ విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టామని మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు.అందులో భాగంగా యువజన విభాగంలో జిల్లా ఉపాధ్యక్షులుగా కొండయ్య యాదవ్‌ను నియమించాలని యాదవ హక్కుల పోరాటం,సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని మల్లేష్ యాదవ్ సూచించారు.తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కొండయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్ యాదవ్,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బల్గం మల్లేష్ యాదవ్,వేములవాడ శ్రీనివాస్‌యాదవ్,రాములు యాదవ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శివగాయత్రి ఆశ్రమంలో మరణించిన ఆంధ్ర ర్రాష ముస్లిం అనాథ వృద్ధుడికి అంత్యక్రియలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో శివనగర్ కాలనీలోని శివ గాయత్రి ఆశ్రమంలో చనిపోయిన ఆంధ్రప్రదేశ్ అనాథ వృద్ధుడికి ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివ్ శంకర్ ఆధ్వర్యంలో జగిత్యాలపట్టణ ముస్లిం అధ్యక్షుడు అబ్దుల్ బారి,సిద్దిక్ ముఖీ,యండి రహీం సదర్,షంసోద్దిన్ వారు అమీనాబాద్ కమ్మరి మసీద్ పెద్దలు ముస్లిం సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం పట్టణానికి చెందిన పీర అహ్మద్(70) వృద్ధుడు 2 సంవత్స రాల క్రితం ఎవరులేని అనాథగా అనారోగ్యంతో రాగా,ఈ వృద్ధున్ని చేరదీసి ఆశ్రమ నిర్వాహకుడు ఆరోగ్యం బాగు చేయించారు.వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై సోమవారం మరణించాడు.అయితే ఆశ్రమంలోని వృద్ధులు,సమీప ప్రాంత ప్రజలు ఆశ్రమానికి విచ్చేసి కన్నీరుపెడుతూ దిక్కులేని చావు అంటే ఇదే అని బాధపడ్డారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రషీద్,ఇమ్రాన్,ఆసీఫ్,ఇలాల్,షేక్ ఇర్ఫాన్,సయ్యద్ సోయల్,ఇమ్రాన్,హైమద్ ఖాన్,ముస్లిం పెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా గిరి నాగభూషణం (మాజీ మున్సిపల్ చైర్మన్),బాపురెడ్డి,సత్తయ్య చరవాణి ద్వారా సంతాపం తెలియజేశారు.

## ధర్మపురిలో చోరి

### -వెండి నగలు,నగదు అపహరణ

*ధర్మపురి,ప్రభాతవార్త :*
ధర్మపురి మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి వెండి నగలు నగదును సోమవారం రాత్రి ఎత్తుకెళ్లారు.బాధితులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.ధర్మపురికి చెందిన గుండి శంకర్ మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లాడు.ఇంటికి తాళం ఉన్న విషయాన్ని గుర్తు తెలియని దుండగులు గమనించి సోమవారం రాత్రి ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన అరకిలో వెండి రూ.38500 నగదును ఎత్తుకెళ్లారు.మంగళవారం శంకర్ ఇంటికి తిరిగిరాగా చోరి జరిగినట్లు గమనించారు.చోరి సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకొని పోలసులు ధర్యాప్తు చేస్తున్నారు.

## కొండాపూర్ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మంగళవారం హాజరైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, డాక్టర్ గురువారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ బర్ల జనార్ధన్‌గౌడ్,వైస్ చైర్మన్ తిరుమల శ్రీనివాస్‌గౌడ్,కొండాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు గంగాధరి శేఖర్, కార్యదర్శి తనుగుల రవి,తిరుమల అంజయ్య,మోహన్,కోటిలింగాల దేవాలయ మాజీ చైర్మన్ పదిరె నారాయణరావు,మన్నె జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ప్రజాప్రతినిధులు

### -తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

*ధర్మపురి,ప్రభాతవార్త :*
ధర్మపురి మండలంలోని





సమస్యలను చర్చించుకునేందుకు సుమారు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే విషయంలో ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించకపోవడంతో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది.ధర్మపురి మండల కేంద్రంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిపి చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించగా జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉదయం 10.30కి సర్వసభ్య సమావేశం ఉంటుందని కొద్ది రోజుల ముందుగానే అధికారులకు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించారు.కాగా సమయానికి ప్రజా ప్రతినిధులు రాకపోవడంతో పాటు అధికారులు సైతం కొందరే హాజరవడంతో సమావేశాన్ని ప్రారంభించడానికి వేచి చూడాల్సి వచ్చింది.మధ్యాహ్నం ఒంటి గంట తరువాత సమావేశాన్ని ప్రారంభించారు.సమావేశంలో తుమ్మినాల,దొంతాపూర్,ఎంపిటిసి సభ్యులు తిరుపతి,చందనలు మంచినీటి సమస్యపై మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు సరఫరా అవడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు.అలాగే వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అక్క పెల్లి చెరువు కట్ట వెడల్పు చేయాలని దాంతో రైతులకు లబ్ది చేకూరుతుందని సభా దృష్టికి తీసుకువచ్చారు.సమావేశం ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ ప్రజాప్రతినిధులు కొందరే హాజరవడంతో సమావేశాన్ని నామమాత్రంగా నిర్వహించారు.సమావేశంలో ఎంపిడివో ప్రవీణ్‌కుమార్,వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి హారతి పోస్టర్ల ఆవిష్కరణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జూన్ 3న నిజామాబాద్ జిల్లా కందకుర్తిలో ప్రారంభం కానున్న గోదావరి హారతి ఉత్సవాల పోస్టర్‌ను మంగళవారం నాడు బీర్‌పూర్‌లో గోదావరి హారతి జగిత్యాల జిల్లా యాత్ర ప్రముఖ్ నరేంద్రవన్నీరు ఆవిష్కరించారు. కంద కుర్తిలో ప్రారంభమై బాసర,మెర్దాడు,గుమ్మిరాల, ధర్మపురి, కాళేశ్వరం, నాగారం మీదుగా భద్రాచలం వరకు ఈ యాత్ర కొనసాగు తుందని నరేంద్ర తెలిపారు.యాత్ర జూన్ 5న సాయంత్రం నాలుగు గంటలకు ధర్మపురి చేరుకుంటుంది.గోదావరి నదీ జలాలు కలుషితం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై నదీతీరం ప్రాంతాలలో చర్చా గోష్టులు నిర్వహించి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గోదావరి హారతి జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్,బిజెపి బీర్‌పూర్ మండల అధ్యక్షులు మేడ జనార్ధన్,బిజెపి జిల్లా నాయకులు భోగ శ్రావణి,పడాల తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అప్పల జలేందర్,ప్రముఖ గల్ఫ్ ఎన్నారై ఉట్నూరి రవి,కట్ట నవీన్,దీటి వెంకటేష్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తిర్మలాపూర్‌లో పచ్చని చెట్ల కళకళ

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కొడిమ్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోకి వెళ్లే రోడ్డుకి ఇరువైపులా పచ్చని చెట్లతో కనులవిందు చేస్తున్నాయి. పచ్చనిచెట్లు ఆహ్లాద కరంగా కనిపిస్తుంది. రోడ్డుకి రువైపులా వరుసగా ఉండటంతో వాతావరణం ప్రకృతి ఎంతో చూడటానికి కనులకు ఇంపుగా కనిపిస్తున్నాయి.స్థానిక సర్పంచ్ పద్మ మల్లేష్‌యాదవ్ కృషి ఫలితంగా చెట్లు ఏపుగా పెరిగాయి.

## కొండాపూర్‌లో కార్మిక శాఖ ఆరోగ్య శిబిరం విజయవంతం

*ఎండపల్లి,ప్రభాతవార్త :*
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ఆరోగ్య శాఖ సాధారణ సేవా వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరం విజయవంతం అయ్యింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల సహాయ కార్మిక అధికారి కృష్ణసాగర్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అందించిన లేబర్‌కార్డు దారులకు యాభై రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారని ఎండపల్లి మండలంలోని లేబర్ కార్మికులు అందరు తమ తమ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వ్యాధి రాక ముందు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే ముందు జాగ్రత్తగా శరీరం లోపల ఉన్న అనారోగ్యాన్ని నిర్ధారించుకోవచ్చని తద్వారా మందులు వాడవచ్చునని అదే విధంగా జాగ్రత్తలు తీసుకోవచ్చని కృష్ణసాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ తాటిపర్తి రాజవ్వ,ఉప సర్పంచ్ చెన్న కుమారస్వామి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎనగందుల గంగయ్య,మాజీ సర్పంచ్ డి.రాజిరెడ్డి,మల్లేశం,వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ ఫలితాలలో సదిశ విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:

సదిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత విద్యను పొందిన పలువురువిద్యార్థులు ఎంసెట్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబర్చి సదిశ స్వచ్ఛంద సంస్థకు కీర్తి కెరటాన్ని తెచ్చి పెట్టారు. సదిశ స్వచ్ఛంద సంస్థ 2021వ విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించి 35 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని వారిని కరీంనగర్ నగరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో సదిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వారికి ఫీజులు చెల్లిస్తూ రెండు సంవత్సరాల విద్యను అందించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో సదిశ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించి సదిశ కీర్తిని చాటారు. దర్వెల్లి వంశీకృష్ణ 2943 ర్యాంకు, గోపు రామకృష్ణారెడ్డి 4124 ర్యాంకు, మనేటి శ్రీరాంరెడ్డి 6260 ర్యాంకులను సాధించి వారి ప్రతిభను చాటారు. 2012 లో చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట పాఠశాలకు మాత్రమే విస్తరించిన సదిశసంస్థ ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో విస్తరించుకుపోయి సామాజిక స్పృహ చాటుకుంటూ మూడు ర్యాంకులు సాధించడం హర్షనియం. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు కావడం గమనర్హం.సదిశ సంస్థ ప్రతి సంవత్సరం నిర్వహించే గణిత ప్రతిభ పరీక్ష బట్టి మార్కుల విధానంను దూరం చేస్తూ విద్యార్థులో సృజనత్మకతను



పెంచేలా ఉపయోగపడిందని తెలిపారు. రెండు సంవత్సరాల ఇంటర్ ఉచిత విద్య హస్టల్ వసతి కార్పోరేట్ స్థాయిలో విద్యార్థులకు కల్పించడం హర్షనియం అని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. 2012 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన 156 మంది విద్యార్థులకు విద్య అందించడం జరిగిందని ఇది కేవలం మన తెలంగాణ రాష్ట్రంలో కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలోకూడా ఉందని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను సదిశ డైరెక్టర్ ద్యావ నవీన్‌రెడ్డి, ప్రవీణ్‌లు అభినందించారు.

## వెంకటేశ్వర ఆలయ శంఖుస్థాపనకు రావాలని ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:



కరీంనగర్ నగరంలోని పద్మనగర్‌లో ఈనెల 31న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ శంఖుస్థాపనకు రావాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దివేన పలువురిని ఆహ్వానించారు. ఈ మేరకు హిందూ సంప్రదాయ బద్ధంగా పలు కుటుంబాలను సందర్శించి వారికి బొట్టుపెట్టి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానం పలికారు. ఆదేరోజు సాయంత్రం ఆరు గంటలకు వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ఉంటుందని ప్రజా ప్రతినిధులు కుటుంబ సమేతంగా పాల్గొని వెంకటేశ్వరస్వామి కరుణ కాటక్షాలకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కన్వీనర్ మాదూరి శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఆలయ నిర్మాణ కర్త ఆలయ పూజారి పోలోజు మల్లయ్య చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త ఆలయ పూజారి మల్లయ్య చారి మాట్లాడుతూ.... శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామంలో రెండు దశాబ్దాల క్రితం విశ్వబ్రహ్మణ, విశ్వకర్మల ఆరాధ్య దైవమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయాన్ని నిర్మాణం చేపట్టి నాటి నుండి నేటి వరకు స్వామివారికి పూజలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం



ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ కులదైవమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కి కుల బాంధవులు ముందుకు రావాలని కోరారు. పోలోజు వంశీకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి

గంగాధర ప్రభాతవార్త:



అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో నెరవేర్చాలని మధురనగర్ సర్పంచ్ వేముల లావణ్య అంజి అన్నారు. గంగాధర మండలం మధురనగర్ గ్రామ పంచాయతి ఆవరణలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మ్యాక వినోద్, ఎంపిఒ జనార్ధన్ రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు ద్యావ శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గంగాధర రఘు, ఆత్మ చైర్మెన్ తూము మల్లారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ వేముల భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సీనియర్ నాయకులు ద్యావ సంజీవ్, గంగాధర నరేష్, ఆర్ ఐ శ్రీనివాస్, హెచ్‌సి జైపాల్ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ రాజు, పెంచాల చందు, వార్డు మెంబర్లు గుంటి సంజీవ్, గంగాధర వేణు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ గ్రహీతను అభినందించిన జిఎంలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తమిళనాడు రాష్ట్రం హోసూర్‌లో డాక్టరేట్ పొందిన సింగరేణి ఉద్యోగి జక్కుల దామోదర్ రావును సోమవారం ఆర్జీ 3 జిఎం ఛాంబర్‌లో మంగళవారం జిఎం టివిరావు, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ రావు, ఎఎల్‌పి జిఎం వెంకటేశ్వర్లు, పిఒ ఎన్.రాధాకృష్ణ శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. జక్కుల దామోదర్ రావు ఉద్యోగ రిత్యా సంస్థకు సేవ చేస్తూ ఇటీవల శ్రమశక్తి అవార్డు రావడమే కాకుండా సామాజిక రంగంలో కూడా ఆయన చేసిన సేవలను గుర్తించిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారి డాక్టరేట్‌ను పొందిన సందర్భంగా ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఆర్జీ 3, ఎపిఎ టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బాల అంకూష్, సెస్టోబాల్ ప్రతినిధులు సత్యం, ఓదెలు యాదవ్ తదితరులున్నారు.

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో మే 4 నుంచి జరుగుతున్న వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ హాజరై మాట్లాడారు. సింగరేణిలో క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సహించడం జరుగుతుందని, వారి నైపుణ్యంతో క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, స్పోర్ట్స్ సెక్రటరీ, డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సమన్వయకర్త బెక్కం రవి, క్రీడాకారులున్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం కేశవపట్నం జాతీయ రహదారిపై ఓ బాటసారికి ద్విచక్ర వాహనం ఢీ కొట్టి గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ ద్విచక్ర వాహనం పై తన కొడుకుతో హుజురాబాద్ వైపు నుండి స్వగ్రామం ఇప్పలపల్లి వెళ్తుండగా మార్గమధ్యలోని కేశవపట్నం శివారులోని, జాతీయ రహదారిపై వాగు సమీపంలో వెనక నుంచి నడుచుకుంటూ వెళ్తున్న చిగురుమామిడి కి చెందిన నారాయణ పురం చంద్రశేఖర్ అనే వ్యక్తిని ఢీకొట్టడంతో చంద్రశేఖర్ కు ద్విచక్ర వాహనం పై ఉన్న బాలునికి గాయాలు కాగా గ్రామస్తులు 108 వాహన సిబ్బందికి సమాచారం అందించడంతో గాయపడిన వారికి 108 వాహన ఈఎంటీ సురేష్ ప్రథమ చికిత్సను అందించి, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# వకీలుపల్లి గనిని సందర్శించిన డిఎంఎస్ ఎలక్ట్రికల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని డిఎంఎస్ ఎలక్ట్రికల్ హైదరాబాద్ 1 రీజియన్ బిస్వనాథ్ బెహ్రా మంగళవారం సందర్శించారు. గని ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి, గని అధికారులు ఆయనకు పూలబొకే అందజేసి ఆహ్వానం పలికారు. తరువాత గనిలో త్రి సీమ్ టాప్ నార్త్‌లో కంటిన్యూస్ మైనర్ నడుస్తున్న డిప్లరింగ్ పని స్థలాలను మైన్ ప్లాన్ ద్వారా పరిశీలించారు. గనిలో ఎలక్ట్రికల్ పరికరాలు, ఇన్‌స్టలేషన్స్ ప్లాన్ స్టడీ చేసి రక్షణపై తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో కలిసి త్రి సీమ్‌లోనికి దిగి పని స్థలాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, మేనేజర్ రవి



కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, రక్షణాధికారి రామ్ కుమార్, పిఇ జలపతి, జాయి గ్లోబల్ ప్రతినిధి అమిత్, సర్వే అధికారి రెహమాన్ అలీ తదితరులున్నారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



ఉపాధిహామీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ నాగరాజు అన్నారు. తంగళపల్లి మండలం బతుకమ్మ చెరువు వద్ద జరుగుతున్న ఉపాధిహామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం బృందం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తీవ్రమైన ఎండలో కూడా ఉదయం సాయంత్రం పనిచేయాలని ఆదేశించడం అదే క్రమంలో రోజుకు రెండుసార్లు ఫోటోలు తీయడం ఎంతవరకు సమంజసం అని, తక్షణమే రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. గత మూడు నాలుగు మాసాలుగా ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలీలు రోజుకు రెండు పూటల పనిచేసినా 100 నుండి 200 వరకు కూడా వేతనాలు రావడం లేదని వెంటనే కనీస వేతనాలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఆలోచన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెదతానిపెల్లి మల్లేశం, శ్రీనివాసు, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో సిఐటియు



మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గోవిందు లక్ష్మణ్ చేతుల మీదుగా సిఐటియు జెండా ఆవిష్కరిం చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ 1970 మే 30వ తేదిన ఐక్యత, పోరాటం, అనే నినాదంతో కార్మిక వర్గాన్ని దోపిడీ నుండి రక్షించడం కోసం, దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి నేటి వరకు గత 53 సంవత్సరాల కాలంగా దేశంలోని అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తున్న ఏకైక సంఘం సిఐటియు అన్నారు. ప్రస్తుత పాలకులు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని- కార్మిక సంఘాలను ఎప్పటికప్పుడు ఐక్యం చేస్తూ పోరాటాలు, ఉద్యమాలు చేపడుతూ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. తంగళపల్లి మండలంలో కూడా వివిధ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని మండలంలోని కార్మిక వర్గాల ప్రజలందరికీ ఎల్లప్పుడూ సిఐటియు జెండా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, సిఐటియు మండల నాయకులు అన్నల్‌దాస్ గంగాధర్, గోరంతల రాజమల్లు, మర్కటి నర్సయ్య, అవదూత హరిదాస్, సతీష్, వేణు, శ్రీనివాస్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఎస్‌హెచ్‌జి బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం 3వ పని తీరుకు అవార్డు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌హెచ్‌జి బ్యాంక్ అనుసంధాన కార్యక్రమంకు 3వఉత్తమ పని తీరు అవార్డు పొందిందిజ. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పిఆర్ ఆర్‌డి ప్రిన్సిపల్ సెక్రటరీ చేతుల మీదుగా డిఆర్‌డివో గౌతం రెడ్డి అవార్డు అందుకున్నారు.

## మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు క్రాంతిని అభినందించిన ఈటెల

మంథని - ప్రభాతవార్త



మంథని మత్స్యసహకార సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పోతరవేన క్రాంతి కుమార్‌ను మంగళవారం బిజెపి నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అభినందించి శాలువతో సన్మానిం చారు.మత్స్యకారుల అభివృద్ధికి క్రాంతిచేస్తున్న కృషిని ఆయన అభినందించారు. మంథని ప్రాంతానికి సంబంధించిన మత్స్యకారులకు సహాయ సహకారాలను అందించటానికి తాము సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ఐక్యత కోసం పాటుపడేవారు ముందుకు రావాలన్నారు. మత్స్యసహకార సంఘం ఎన్నికలను ఏకగ్రీవంచేసుకోవటం ముదిరాజ్‌ల ఐక్యతను చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి పట్టణ అధ్యక్షుడిగా తడుక భాను

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ సిరిసిల్ల పట్టణ నూతన అధ్యక్షుడిగా తడుక భాను జిల్లా కార్యనిర్వాహక కమిటి సభ్యులు ఇంచార్జీ అరుకల రమేష్ నియమించారు.మంగళవారం జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడి భానుకు అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన యబైమంది బహుజన సమాజ్ పార్టీలో చేరారు. రాష్ట్ర పార్టీ సలహా కమిటి సభ్యులు ఎనగందుల వెంకన్న పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజ సమాజం కోసం ఆర్‌ఎస్ ప్రవిణ్ కుమార్ కృషి చేయడం జరుగుతుందని అన్నారు.52శాతం బీసిలకు 70 అసెంబ్లీ సీట్లను కేటాయించి నాయకత్వం బలపరుచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, యారవు రాజబాబు, లింగంపల్లి మదుకర్, నరేందర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

పాలకుర్తి, ప్రభాతవార్త.



అంతర్గాం ప్యాక్స్ చైర్మన్ పాలకుర్తి మండలం జయ్యారం గ్రామానికి చెందిన మామిదాల ప్రభాకర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల ప్యాక్స్ చైర్మన్ ప్రభాకర్ తండ్రి వీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రభాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చందర్ వీరయ్య మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.




## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### - మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను మంథని మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ తెలిపారు. మంగళవారం నిర్వ హించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 2నుండి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకునేవిధంగా చూడాలన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కమీషనర్ శారదతో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు పాల్గొన్నారు.

### ఉస్మాన్‌పురంలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

మంథని మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌పురంలో గత కొద్దిరోజుల నుండి మంచినీటి సరఫరా సమస్య ఎదురుకావటంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంచినీటిసమస్యను పరిష్కరించాలని ఉస్మాన్‌పుర ప్రజలు మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకరావటంతో మంగళవారం ఉస్మాపుర ప్రాంతాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే ఉస్మాన్‌పురంలోమంచినీటి సమస్యలేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## సుందరంగా ముస్తాబైన నంది కమాన్ కూడళి

### - అభివృద్ధి చేసిన కూడలి ఫోటోలను ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేసిన మంత్రి కేటిఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త





వేములవాడకు సరికొత్త ఆధ్యాత్మిక శోభ చేకూరింది. నందికమాన్ కూడలి, కొండగట్టు జంక్షన్ జిల్లా కలెక్టర్ మార్గదర్శనం మేరకు మున్సిపల్ అధికారులు సుందరంగా ముస్తాబు చేశారు.ఇటీవలే అభివృద్ధి చేసిన నంది కమాన్ కూడళి ఫోటోలను మంత్రి కేటిఆర్ తన ట్విట్టర్ ఖాతాలో మంగళవారం పోస్ట్ చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సరికొత్త ఆధ్యాత్మిక శోభ నంది జంక్షన్ స్వాగతం పలుకుతోంది...అంటు మంత్రి కేటిఆర్ తన ట్విటర్,ఫేస్‌బుక్,సదురు ఫోటోలను పోస్ట్ చేశారు. కలెక్టర్ గుడ్ జాబ్ అంటూ మంత్రి కేటిఆర్ అభినందించారు.

# రామన్నపేట ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి అవార్డుల పంట

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం రామన్నపేటలోని జడ్పి హైస్కూల్ హిందీ ఉపాధ్యాయురాలు అనంతుల సదాలక్ష్మికి గౌరవ డాక్టరేట్ తో పాటు పలు అవార్డులు గాన సభ వేదికపై మంచి లాజికల్ సెమినరీ మనం ఫౌండేషన్ సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తాటికిండ లక్ష్మి నాగయ్య (అనంతుల సదాలక్ష్మి) కి మానవత్వం సామాజిక సేవలు, మానవ హక్కుల కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ను ఫౌండర్ అండ్ చైర్మన్ హెచ్ఆర్ఇ ఆర్చ్ బిషన్ ప్రొఫెసర్ ఆడే హెరాల్డ్ వ్యవస్థాపక ఛాన్సలర్ గుడ్ లు ప్రధానం చేశారు. మనం ఫౌండేషన్ ఫౌండర్ అడ్వకేట్ డాక్టర్ చక్రవర్తి టాటా హేల్ మనీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ కాకుమాను జ్యోతి సినీ నిర్మాత మా అసోసియేషన్ ఈసీ మెంబర్ డాక్టర్ ఎంఆర్సీ వడ్లపట్ల చేతుల మీదుగా డాక్టరేట్ తో పాటుగా నెల్సన్ మండేలా




అవార్డు, డాక్టర్ ఏపిజే కలాం అవార్డులను కూడా సదాలక్ష్మికి ప్రధానం చేశారు. పలు సామాజిక, మానవత్వ హక్కుల కోసం సదాలక్ష్మి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డులు అందజేయడం పట్ల రామన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవీందర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, ఎదులాపూరం అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం బిసిలదే

**- బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం బిసిల ప్రభుత్వం అని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో రానున్న ప్రభుత్వం బిసి లదే అని, గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం బిసిలను అనుగదొక్కుతూ మాకు రావాల్సిన సబ్సిడీ రుణాలు కావచ్చు, బిసి లోన్ కావచ్చు, బిసి కార్పొరేషన్ కావచ్చు, బిసి విద్యార్థుల స్కాలర్ షిప్ తో పాటు అనేక రకాల బిసి పథకాలను ఇవ్వకుండా 4 శాతం ఉన్న వారి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ మా వర్గానికి అన్యాయం చేస్తున్నాడని, అలాంటి పార్టీని అధికారాన్ని దూరం చేయాలని ఆ దమ్ము, ఆ సత్తా కేవలం బిజెపి కి సాధ్యమని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి అగ్ర నాయకత్వం డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్ కుమార్, ఈటల రాజేందర్, ఎండల లక్ష్మినారాయణ, ధర్మపురి అరవింద్ మధ్యల చిచ్చుపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని, అట్టి కుటిల ప్రయత్నాలను తిప్పికొట్టే విధంగా బిజెపి ఓబిసి మోర్చా పనిచేస్తుందని వారన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గాండ్ల సంపత్, పొనగంటి రవి కుమార్, ఆకుల కిషన్, ఉడుగుల మహేందర్, న్యాలకంటి రవి, దేవులపల్లి నవీన్, పొనగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సంతో అవస్థలు పడ్డ అంజన్న భక్తులు

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చారు. కాగా మంగళవారం తెల్లవారుజామున ఈదురు గాలులతో కురిసిన వర్షం వల్ల ఆలయ పరిసరాలన్ని చిత్తడి గా మారాయి. హనుమాన్ జయంతి సందర్భంగా వేసిన చలువ పందిళ్ళు గాలి వానకు నేలకు వంగిపోగా, ఆలయంలో భక్తులు అనేక అవస్థలు పడ్డారు. తడికలు, పందిళ్ళు నామమాత్రంగానే అమర్చడం వల్ల చిన్నపాటి గాలికి అవి కూలి భక్తులపై పడుతున్నాయి. నాసిరకం తడకలతో పాటు వాటి మరమ్మత్తు పనులు కూడా నామమాత్రంగానే చేయడం వల్ల పందిళ్ళు ఆలయ పరిసరాల్లో రాకపోకలకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రూ. లక్షల వ్యయంతో చలువ పందిళ్ళను ఏర్పాటు చేసినప్పటికి నాణ్యతలేని అవకతవకల వల్ల భక్తులు అగచాట్లు పడుతున్నారు. మంగళవారం రోజు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి భక్తులు కొండగట్టుకు చేరుకోవడంతో వాహనాల పార్కింగ్ సమస్యతో పాటు ఆలయంలో కూడా రద్దీ నెలకొంది.

## 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కాటిపెళ్ళి మధుసూదన్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో 7వ వార్డు పొనగంటి సారంగం అధ్యక్షతన 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా కాటిపల్లి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మిడివెళ్ళి నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 4,5,16,17 వార్డులలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుల నియామకం జరిగింది. 17వ వార్డు కౌన్సిలర్ జుగురు సదానందం అధ్యక్షతన 17వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా పుల్లూరి సదానందం, ఉపాధ్యక్షులుగా మహేష్, ప్రవీణ్, 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా లడే రామారావు, ఉపాధ్యక్షులుగా కొత్తూరి సుధాకర్, 5వ వార్డు కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్ అధ్యక్షతన 5వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా గట్టు మల్లిఖార్జున్, ఉపాధ్యక్షులుగా ఇసమొద్దిన్, 16వ వార్డు కౌన్సిలర్ కుతాడి రాజయ్య అధ్యక్షతన 16వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా ఎల్కపల్లి రాజేష్, ఉపాధ్యక్షులుగా కుతాడి తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కౌలు రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి

**- మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతయ్య**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతయ్య అన్నారు. జమ్మికుంటలో కౌలు రైతుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం చాణక్య డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రం కౌలు రైతుల సమస్యలపై రెండు దశాబ్ధాలుగా రైతు స్వరాజ్య వేదిక పూర్తి కేంద్రీకరణతో పని చేస్తున్నదని అన్నారు. అలాగే మానవ హక్కుల వేదిక కూడా అనేక హక్కుల సమస్యలతో పాటు రైతు సమస్యలపై తన శక్తి మేరకు కేంద్రీకరిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో కౌలు రైతులు 36 శాతం ఉన్నారని వీరికి రైతులతో సమానంగా రైతు భీమా, రైతు బంధు, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకంలో ఉన్న కనీస హక్కులు, వడ్డీ లేని రుణాలు అందజేయాలని, కౌలు రైతుల చట్టాన్ని అమలు చేయాలని కౌలు రైతులు కోరుకుంటున్నారని తెలిపారు. కానీ వారి ఈ డిమాండ్ ప్రభుత్వాలను కదిలించే స్థాయిలో వినపడడం లేదన్నారు. ప్రభుత్వమే వినటానికి నిరాకరిస్తున్నదని మంగళవారం వ్యవసాయ సంక్షోభానికి బలయ్యే రైతుల్లో అత్యధికంగా కౌలు వ్యవసాయం చేసే ఈ బక్క రైతులే ఉంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లోనే కాదు, సమాజ మార్పును కోరుకునే రాజకీయ, పౌర, ప్రజా సంఘాల్లో కూడా కౌలు రైతుల గోడును వినే వేదికలే లేకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. కరీంనగర్ జిల్లాలోను, జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో ఉన్న మనం అందరం మాత్రం తప్పకుండా కౌలు రైతుల కష్టాలు విందాం వారికి అండగా ఉంటామని ప్రకటిద్దామని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాచపల్లి సమ్మయ్య, రైతు స్వరాజ్య వేదిక, జి. మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి మానవ హక్కుల వేదిక, కౌలు రైతులు, బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదయ్య మాట్లాడుతూ.... శ్రీధర్ బాబు కర్ణాటకలో ఏఐసిసి కార్యదర్శిగా కర్ణాటక రాష్ట్రంకు ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని దేవుని కోరుకుంటూ వారికి జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనగంటి రవీందర్, ఎండి. సలీం, కాసుబోజుల వెంకన్న, సతీష్ రెడ్డి, ఎగ్గని శ్రీనివాస్, ఎండి. సజ్జు, మడిపల్లి అశోక్, రాచపల్లి రమేష్, ఏలియా, ముద్దమల్ల రవి, నాగేందర్, సలీం పాషా, రంజీత్ రెడ్డి, చెంచాలా శ్రీనివాస్, రాజమౌళి, రాము తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎస్ఐ కి సన్మానం

**మల్యాల, ప్రభాత వార్త:**
బుగ్గారం పోలీస్ స్టేషన్ నుండి మల్యాల మండలానికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ తీగల అశోక్ ను మంగళవారం మల్యాల మండలం పద్మశాలి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ముల్క మల్లయ్య, ముత్యంపేట ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, మేడంపల్లి, బలవంతపూర్ నాయకులు కొండపత్తిని గంగాధర్, బొమ్మకంటి గంగాధర్, వీరబత్తిని గంగాధర్, శ్రీరాముల రమేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులపై అధికారుల చిన్న చూపు

ఇప్పటికి పరిష్కారం కాని అనేక సమస్యలు

జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ప్రతి అర్జిదారుని సమస్యపై ప్రత్యేక దృష్టి

సమస్యల పరిష్కారంలో కొందరు జిల్లా అధికారులు విఫలం

ప్రజావాణిలో 70 శాఖల అధికారులు పాల్గొనాలి

ప్రతి వారం 6 నుండి 20 మంది జిల్లా అధికారులు ప్రజావాణికి దుమ్మ

మరి కొందరు రాలేక వారి సహాయ అధికారులను పంపిస్తున్న వైనం

సమస్యల పరిష్కారికై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

పూర్తిస్థాయిలో పరిష్కారం కాని అనేక సమస్యలు

ప్రజావాణికి వచ్చిన పిర్యాదు దారులు మళ్లీ రావడం

రెవెన్యూ సమస్యలు ఆన్‌లైన్‌లో నమోదు చేయని వైనం

అర్జిదారులకు రషీదులు ఇవ్వక పోవడంతో ఆగ్రహం

అర్జిదారులకు కరువైన మంచినీరు

వృద్దులకు,వికలాంగులకు వీల్‌చైర్‌లు లేని వైనం





జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజా సమస్యలు పరిష్కారినికై జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జిదారుని సమస్యను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నప్పటికీ సంభందిత శాఖల జిల్లా అధికారులు మాత్రం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడంతో సమస్యలు పేరుకు పోతున్నాయి. కాగా ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మద్యాహ్నం 1.30 నిమిషాల వరకు జరిగే ప్రజావాణిలో 70 శాఖల అధికారులు తప్పని సరిగా పాల్గొనాల్సి ఉంటుంది. కాగా ఈనెల 1వ తేదిన 12 మంది, 8 వతేదిన 16 మంది,15 వ తేదిన 14 మంది, 22వ తేదిన 6 మంది,29 తేదిన 12 మంది జిల్లా అధికారులు ప్రజావాణికి హజరు కాకా పోడం గమనార్హం. అంతే కాకుండా కొందరైతే సంభందిత జిల్లా అధికారులు ప్రజావాణికి హజరు కాకుండా వారి వారి అఫీసులోని సుపరెండెట్లను, సీనియర్, జూనియార్ అసిస్టెంట్లను ప్రజావాణికి పంపిస్తున్నారు. దీంతో ఒక సారి జిల్లా అధికారులు ప్రజావాణికి వచ్చిన పిర్యాదు ను తీసుకోవడం మరోసారి ప్రజావాణికి రాక పోవడం, వారి సహాయకులను పంపిచండంతో పిర్యాదు దారుల సమస్యలు సరిష్కారం కాకా పిర్యాదు దారులు మళ్లిమళ్లి రావడం జరుగుతుంది.

జిల్లా నుండి అనేక సమస్యలతో అనేక మంది తమ సమస్యలపై జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషకు పిర్యాదు చేయడానికి వస్తారు. సంభందిత అర్జిదారుని పిర్యాదు చదివిన వెంటనే కలెక్టర్ సంబందిత అధికారిని పిలిచి ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలుపుతుంది.కాగా సంబందిత శాఖల అధికారులు కొన్న సమ్యలు పరిష్కరించాగా కొన్నింటికి పరిష్కరించడంలో విపలమవుతున్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు పత్యేక దృష్టి పెట్టక పోవడం, ప్రజావాణికి సక్రమంగా హజరుకాకపోవడం కారణం కావచ్చు. దీంతో అర్జీదారులు మల్లి మల్లి ప్రజావాణికి వచ్చి అదే సమస్యలపై పిర్యాదులు చేయడం జరుగుతుంది. కాగా ఈ నెలలో 1 తేదిన 26, 8 వతేదిన 39, 15వ తేదిన 53, 22వ తేదిన 21, 29 వ తేదిన 68 పిర్యాదులు వచ్చినాయి. అనేపథ్యంలో పిర్యాదులు వచ్చినవి మల్లి రావడంతో సమయం వృదాతో పాటు అర్జిదారులు ఎన్ని మార్లు వచ్చిన సమస్యలు పరిష్కారం కావడంలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్జిదారులు ప్రతి సోమవారం ప్రజావాణిలో పిర్యాదులు చేయడానికి అనేక మంది వాస్తున్నారు కాని సమయం సరిపోకపోవడంతో అనేక మంది వెనుదిరిగి పోతున్నారు. కాగా జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టినప్పటికి అధికారులు కొందరు సహకరించక పోవడంతోనే సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఒక సారి వచ్చిన అర్జిదారుడు మరోసారి రాకుండా ఉంటే కొత్తగా వచ్చిన అర్జిదారునికి సమయం దోరికే అవకాశం ఉంది. అందుకే ప్రతి సమస్యను సంభందిత అధికారులు సీరియస్‌గా తిసుకోని సమస్యలను పరిష్కరిస్తే ఎలాంటి సమస్య ఉండకుండా కొత్తగా వచ్చిన అర్జిదారులకు సమయం దోరికి కలెక్టర్‌కు అర్జిలు సమర్పించుకోనే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలనుండి వచ్చి ప్రజావాణి సమయం అయిపోవడంతో పిర్యాదు అందజేయకనే అనేక మంది తీవ్ర అవేదన చెందుతూ తిరిగి వెల్లి పోతున్నారు. అంతే కాకుండా జిల్లా నుండి అనేక మంది తమ సమస్యలపై పిర్యాదులు చేయడానకి రాగా రెవెన్యూ సమస్యలపై వచ్చిన పిర్యాదులను అన్‌లైన్‌లో నమోదు చేయడం లేదని అర్జిదారునికి రిషీట్ ఇవ్వడంతేదని పలువురు అర్జిదారులు మొర పెట్టుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ పత్యేక చోరవ తీసుకోని అర్జిదారుని సమస్య పరిష్కారికి ఎంతో కృషి చేస్తున్నప్పటికి సంబందిత శాఖల అధికారులు కొంత అలసత్వం ప్రదర్శించడంతో పాటు ప్రజావాణికి రాకపోవడంతో కొన్ని సమస్యలు పరిష్కారం కావడంలేదు. ప్రతి సోమవారం సమస్యలపై పిర్యాదులు చేయడానికి అనేక మంది వస్తుండగా వారికి మంచినీరు కలెక్టరెట్‌లో ఏర్పాటు చేయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుతున్నారు. అసలే వేసవి కాలం కావడంతో మంచినీరుకై ఎవరిని అడిగిన లేవని చెప్పుతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్దులకు, వికలాంగులకు విల్ చైర్ లేక పోవడంతో నానా అవస్తలు పడుతున్నారు. ఇప్పటికైన ప్రజావాణిలో 70 శాఖలకు సంబందించిన అధికారలు పాల్గోని వారి వారి శాఖలకు వచ్చిన పిర్యాదులపై పత్యేక దృష్టి పెట్టి మల్లి వచ్చే ప్రజావాణిలో సాద్యమైనంత వరకు అపిర్యాదు పరిష్కారించేల చర్యలు తీసుకోవాలని, అధికారులు రాకుండా వారి సహయకులను పంపిచడంలో సమస్యలు పరిష్కారం కావడంలేదని, ప్రజావాణికి వచ్చిన ప్రతి ఒక్కరి అర్జి స్వీకరించాలని, ప్రతి అర్జిదారుని సమస్యను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రషీట్ ఇవ్వాలని అసమస్య పరిష్కారించాలని మంచినారు ఏర్పాటు చేయాలని, విల్ చైర్లను అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం

- రైతు వ్యతిరేకి కెసిఆర్ మెడలు వంచుతాం
- చివరి గింజ వరకు కొనుగోలు చేయాల్సిందే
- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ధ్వజం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

వర్షాలు ప్రారంభమై ధాన్యం తడిసి మొలకెత్తుతున్నా కొనుగోలు సెంటర్లలో నిల్వ చేసిన ధాన్యాన్ని ఇప్పటికీ పూర్తి స్థాయిలో కొనుగోలు చేయకుండా రైతుల ఊసురు పోసుకుంటున్న ముఖ్యమంత్రి కెసిఆర్ మెడలు వంచుతామని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి ధ్వజమెత్తారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో రైతు మహా ధర్నా పేరుతో మంగళవారం కలెక్టరేట్‌ను రైతులతో కలిసి ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాభై రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని దుయ్యబట్టారు. బస్తాకు నాలుగు కిలోల మేర తరుగు తీస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ పేరుతో కొర్రీలు పెడుతూ, మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంతి శరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఖాతాల్లో నగదు జమా చేయకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులకు అండగా నిలవాలని హితవు పలికారు. రైతులకు మేలు జరిగేలా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించినప్పటికీ, వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని విమర్శించారు. ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలను ఏర్పాటు చేయలేక తెలంగాణ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని ఎద్దేవ చేశారు. అంతకు ముందు వరి ధాన్యాన ఇన కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద పారబోసి రైతులు నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, మీసా అర్జున్ రావు, కౌశిక హరి, బల్మూరి అమరేందర్ రావు, బల్మూరి వనిత, కౌశికలత, కన్నం అంజయ్య, పిన్నింటి రాజు, ఆది కేశవులు, పర్శ సమ్మయ్య, పల్లె సదానందం, పుట్ట రవి, మౌఠం నర్సింగం, మంథెన క్రిష్ణ, ఆది, సతీష్, మొలుగూరి సాగర్, ఎండి.ఫహీం, నాంసాని రాములు, నాంసాని తిరుపతి, వొడ్నాల లక్ష్మయ్య, వడ్కాపురం ఆనందర్, దూలం సతీష్, పృథ్వీరాజ్, జ్యోతిబసు, పర్శ శంకర్ తదితరులున్నారు.

### భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు...

బిజెపి చేపట్టిన రైతు మహాధర్నా కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు సైతం పెద్ద ఎత్తున రైతు మహాధర్నాలో పాల్గొన్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతు మహాధర్నా విజయవంతం కావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. చాలా కాలంగా స్థబ్ధుగా ఉన్న నాయకత్వం మంగళవారం చేపట్టిన మహాధర్నాకు రైతుల నుంచి సైతం మంచి స్పందన రావడం మంచి పరిణామమని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



చందుర్తి, ప్రభాతవార్త :
ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉప తహసీల్దార్ లీలారాణికి వినతిపత్రాన్ని అందజేశారు. రోహిణి కార్తీ ప్రవేశించి నారు వేసుకునే సమయం వచ్చినా ఇప్పటి వరకు వరి ధాన్యం కుప్పలు కుప్పలుగా రోడ్లపై వర్షానికి తడుస్తూ అన్నమో రామచంద్ర అని రైతు ఏడుస్తున్నాడన్నారు. మరోపక్క రైస్ మిల్లర్లు తాలు పేరుతో తేమ పేరుతో రైతులను నిండా ముంచుతున్నారన్నారు. ఇంత దోపిడీ జరుగుతున్నా రైతుల బాధలు ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్‌కు తెలియదా అని పెంటయ్య ప్రశ్నించారు. మన స్థానిక శాసన సభ్యులు రమేష్‌బాబు కూడా స్థానికంగా లేక రైతు సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తడిచిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. లేనిచో రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బట్ట తిరుపతి, రాజేశం, మహేందర్, మహేష్, కోల తిరుపతి, నర్సయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ దేవాలయం శ్రీ బద్దిపోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. రాజన్నను దర్శించుకున్న అనంతరం భక్తులు బద్దిపోచమ్మకు బోనాల మొక్కును చెల్లించుకున్నారు. ఉదయాన్నే వండిన నైవేద్యం బోనాన్ని నెత్తిమీద పెట్టుకొని ఊరేగింపుగా డప్పు చప్పుళ్ళు, మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనం మొక్కుతో పాటు కల్లుసాక సమర్పించారు. అమ్మవారి దర్శనార్థం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో ఆలయ ఆవరణలో సందడి నెలకొంది.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన చందుర్తి పోలీసులు




చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన సంటి సురేష్ అనే వ్యక్తి విలువైన మొబైల్ ఇటీవల పోగొట్టుకోగా సురేష్ చందుర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ టెక్నాలజీ సాయంతో వెతికి పట్టుకొని మంగళవారం పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకొని సిఈఐఆర్ టెక్నాలజీ సేవలను వినియోగించుకోవాలన్నారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన ఎస్ఐకి బాధితుడు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :
మాజీ మంత్రి, మంథని శాసన సభ్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పిటిసి నాగం కుమార్ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకులు శ్రీధర్‌బాబు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయకులు ఇందూరి మధు, దూది శ్రీనివాసరెడ్డి, మ్యాకల పర్శరాములు, దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడకు సరికొత్త ఆధ్యాత్మిక శోభ

- సుందరంగా ముస్తాబైన నంది కమాన్ కూడలి...
- అభివృద్ధి చేసిన ఫోటోలను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసిన మంత్రి కేటిఆర్
- జిల్లా కలెక్టర్‌కు మంత్రి కేటిఆర్ ప్రశంస



వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడకు సరికొత్త ఆధ్యాత్మిక శోభ చేకూరింది. నంది కమాన్ కూడలి, కొండగట్టు జంక్షన్‌ను జిల్లా కలెక్టర్ మార్గదర్శనం మేరకు మున్సిపల్ అధికారులు సుందరంగా ముస్తాబు చేశారు. ఇటీవలే అభివృద్ధి చేసిన నంది కమాన్ కూడలి ఫోటోలను మంత్రి కేటిఆర్ తన ట్విట్టర్ ఖాతాలో మంగళవారం పోస్ట్ చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి సరికొత్త ఆధ్యాత్మిక శోభ నంది జంక్షన్ మీకు స్వాగతం పలుకుతోంది.. అంటూ మంత్రి కేటిఆర్ తన ట్విట్టర్, ఫేస్‌బుక్‌లో సదరు ఫోటోలను పోస్ట్ చేశారు. గుడ్ జాబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి అంటూ మంత్రి కేటిఆర్ అభినందించారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ పట్టణంలో సిఐటియు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ వేములవాడ పట్టణ కార్యదర్శి పందుల మల్లేశం సిఐటియు జెండా ఎగురవేశారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ మాట్లాడుతూ 1970 మే 30న సిఐటియు ఆవిర్భవించిందని అప్పటి నుండి భారత దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు సమాన పనికి సమాన వేతనం కొరకు అనేక పోరాటాలు చేసి కార్మికులకు న్యాయమైన హక్కులకోసం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు దొబ్బల లచ్చయ్య, సహాయ కార్యదర్శి సావనపెల్లి శ్రీను, నాయకులు పిట్టల శంకర్, బొట్టు శ్రీనివాస్, జంగ రాజు, శ్రీకాంత్, వావిలాల మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన ఓ బాధిత కుటుంబానికి ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆర్థికసాయం చేశారు. వడ్డెర కాలనీకి చెందిన గుంజె రాములు గంగవ్వలు నివాసం ఉంటున్న గుడిసె ప్రమాదవశాత్తూ కరెంటు తీగలు ఆనుకొని దగ్ధం అయింది. దీంతో వారి దీనస్థితి గురించి తెలుసుకున్న డాక్టర్ శ్రీనివాస్ తనవంతు సాయంగా బియ్యం, వంట సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి దాతలు ఎవరైనా స్పందించి తమవంతు సాయం చేయాలని కోరారు. ఆర్థికసాయం అందించిన డాక్టర్ శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

**- మూడు గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు**

మంథని - ప్రభాతవార్త





మంథని వ్యవసాయ మార్కెట్‌యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని వరిధ్యాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తడిసి ధాన్యాన్ని తరుగు లేకుండా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైతులు ఆందోళన రాస్తారోకో చేపట్టారు. మంగళవారం తెల్లవారు జామున భారీవర్షం కురియటంతో మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న వరిధాన్యం పూర్తిగా తడిపోయింది. తమ ధాన్యాన్ని నెలల తరబడి యార్డులో ఉంచుకొని కొనుగోలు చేయటం లేదని వర్షంపడటంతో ధాన్యం తడిపోయి రంగుమారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులోని ధాన్యాన్ని వెంటనే కాంటా పెట్టుకోవాలని కాంటా పెట్టిన ధాన్యాని ్న లారీల్లో తరలించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు రోడ్డుపైనుండి వెళ్లేది లేదని తేల్చిచెపా ్పరు. మార్కెట్ యార్డు ఎదురుగా దాదాపు 3గంటల పాటు రైతులు రాస్తారోకో చేయటంలో అటు గ ంగాపురి వైపు ఇటు మంథని వైపు బారీగా వాహనాలు నిలిచిపోయాయి, రైతులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకుని వారిని ఎంత వారించినను వినలేదు. తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని చెప్పటంలో పోలీసులు ఏం చేయలేకపోయారు. శాంతియుతంగా రైతులు ఆందోర్ఘుళన చేయటంలో పోలీసులు కూడ ప్రేక్షక పాత్ర పోషించాల్సి వచ్చింది. ఎస్సై వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులతో మాట్లాడించినను వారు శాంతించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాహసీల్దార్ బండి ప్రకాశ్ , ఆర్ఐ రాజిరెడ్డి రైతుల వద్దకు చేరుకుని వారి సమస్యలను విన్న తరువాత డిఎస్‌వోతో మాట్లాడి నేరుగా రైతులతో మాట్లాడించారు. రైతులు వారి సమస్యను చెప్పటంతో సోసైటీ సిఇవోతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేవిధంగా ఒప్పించారు. అదేవిధంగా రంగుమారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని తాహసీల్దార్ సూచించారు. లారీల సమస్య ప్రధానంగా ఉండటంతో లారీల సప్లై కాంట్రాకర్‌పైన తాహసీల్దార్ అగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సీజన్‌లో సదరు కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టడం జరుగుతుందని రైతులకు తాహసీల్దార్ హామి ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ రైతు ముస్కుల సురేందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, సింగిల్‌విండో చైర్మన్ రావికంటి సతీష్,, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, కౌన్సిలర్ పెండ్రు రమసురేశ్‌రెడ్డి, నాయకులు పోలు శివ, గుండా రాజు, అయిలి ప్రసాద్, భండారి వరప్రసాద్, పెంటరి రాజుతో పాటు రైతులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

మంథని - ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే ్య దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంథని నియోజకవర్గం కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50మందికి పైగా యూత్‌కాం గ్రెస్, కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో కాం గ్రెస్ కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో బారీకేక్‌ను కట్‌చేసి స్వీట్ల పంపిణీ చేశారు.

### రైతులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ

ఏఐసిసి కార ్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వ్యవసాయమార్కెట్ యార్డులోని రైతులకు అదేవిధంగా ధాన్యంకొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులకు కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి ఆధ్వర ్యంలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. రైతులు తమ ధాన్యం కాంటా కాకపోవటంతో వరికుప ్పలవద్దనే పడిగాపులు కాస్తున్నారని వారు సమయానికి తిండికూడ తినటం లేదని వారికి తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేయటం జరిగిందని జిల్లా చైర్మన్ తెలిపారు. ఈ కార ్యక్రమంలో భండారి ప్రసాద్, అయిలి ప్రసాద్, మోహన్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

### రోగులకు పండ్లు పంపిణీ

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మాతాశిశు ఆరోగ్య కేంద్రంలోని పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. తమ నాయకుడు శ్రీధర్‌బాబు జన్మదినోత్సవం సందర్భంగా పేషెంట్లకు పండ్లు, బ్రెడ్, పాలు అందించటం సంతోషకరంగా ఉందన్నారు. అదేవిధంగా బిసి సెల్ ఆద్వర్యంలో పట్టణంలోని శ్రీదత్తాత్రేయస్వామి దేవాలయంలో శ్రీధర్‌బాబు పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గం రాజేశ్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, కౌన్సిలర్లు పెండ్రు రమసురేశ్‌రెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, వేల్పుల రాజు, గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, మంథని సత్యం, ఒడ్నాల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, ఆర్ల నాగరాజు, అయేషా ఫాతిమా, మార్వాక నిహారిక, పార్వతికిరణ్; నాగుల రాజయ్య, రాంరాజశేఖర్, నూకల బానయ్య, దొరగొర్ల శ్రీనివాస్, బూడిద శంకర్, మంథని రాకేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెక్‌డ్యాంలతో రైతులకు పుష్కలంగా సాగునీరు

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని మానేరు నదిపైన నిర్మాణం చేపట్టిన చెక్‌డ్యాం మూలంగా ఈ ప్రాంత రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మండలంలోని అడవిసోమన్‌పల్లి గ్రామంలో శివారులోని మానేరు నదిపైన నిర్మాణం చేసి చెక్‌డ్యాంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతపాలకులు రైతుల గురించి ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల గురించి ఆలోచన చేయటంతోనే నేడు మానేరు నదిపైన చెక్‌డ్యాంల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మంథని డివిజన్‌లో అడవిసోమన్‌పల్లి వద్ద చెక్‌డ్యాం, అదేవిధంగా ఒదాల, గోపాల్‌పూర్, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్ వద్ద మానేరు నదిపైన చెక్‌డ్యాంలను నిర్మించుకున్నామని ఖమ్మంపల్లి వద్ద, ఓడేడ్‌వద్ద మానేరుపైన వంతెనల నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. మానేరు నీరు వృధాగా పోకుండా దానిని రైతులకు సాగునీటిగా అందించటానికి ప్రభుత్వం కృషిచేసు ్తందన్నారు. కాటారంలో నేషనల్‌హైవేను తానే తీసుకవచ్చానని ఎమ్మెల్యే చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# మే 31న సదరం స్లాట్ బుకింగ్

**-డిఆర్‌డిఓ వి.శ్రీధర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం మే 31న బుధవారం ఉదయం 11.35గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు జూన్ 1, 15వ తేదీల్లో నిర్వహించే క్యాంప్ స్లాట్‌ల కోసం, దృష్టి లోపం ఉన్న వారు జూన్ 8 నాటికి స్లాట్ కోసం, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వ ఆరు జూన్ 14వ తేదీన స్లాట్ కోసం, విన ఇకిడి లోపం ఉన్న వారు జూన్ 22నాటికి స్లాట్ నమోదు కోసం, మే 31న ఉదయం 11.35 గంటల నుంచి మీ సేవా కేం ద్రాల్లో స్లాట్‌నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రశీదులతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని తెలిపారు.

# సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఆచార్యుల సందర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనితోపాటు జిడికె 11వ గనిని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఆచార్యులు వి.రేణుక, ఎస్.మాధవి, కె.ఆశాజ్యోతి మంగళవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా వారు కార్మికులతో మాట్లాడుతూ కొత్తగూడెం సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో కార్పొరేటర్ కళాశాలకు ధీటుగా నాణ్యమైన విద్య బోధన, మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. తక్కువ ఫీజుతో మంచి విద్యా బోధన అందిస్తున్న సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో కార్మికులు, ఉద్యోగులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు డి.రమేష్‌బాబు, పి.శ్రీనివాస రావు, ఎ.శివకుమార్, జి.హనుమంత రావు, సుంకరి నారాయణ, వసీం అక్రం, జి.రవీందర్, నాయిని శంకర్ తదితరులున్నారు. ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎఓలు, ఎఈఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లోని సంజయ్ నగర్‌లో పట్టణ ప్రగతి 20లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఆదర్శ డివిజన్‌గా 11వ డివిజన్‌ను నిలపడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు గడ్డం లింగయ్య, పొట్ల మల్లయ్య, గడ్డం రాజేష్, బండారి రవి, రామిల్ల సర్వేశ్వర్, సునీత, అడ్డూరి పర్వతాలు, కొమ్ము చంద్రన్న, శనిగరపు స్వామి, కొమురవెల్లి శ్రీను, దేవోజీ సది, కాంట్రాక్టర్ మురళీక్రిష్ణ, రంగు ప్రశాంత్ తదితరులున్నారు.

# వైభవంగా గంగాపార్వతుల కళ్యాణం

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని మూలవాగులో గంగమ్మ ఆలయంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగ పార్వతి రాజరాజేశ్వరస్వామివారి కళ్యాణాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు కౌన్సిలర్లతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా సకాలంలో వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండుకుండలా ఉండి గంగపుత్రులు కొనసాగించే జీవన విధానంలో వారికి కష్టాలు రాకుండా ఎల్లప్పుడూ వారికి జీవనోపాధి ఉండాలని, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల ఇంట ఎప్పుడూ ఆనందం ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కళ్యాణోత్సవం సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం తరపున మూలవాగులో గ్రావెల్‌తో చదును చేసి చెత్తాచెదారం తొలగించి లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో శాశ్వత పరిష్కారం దిశగా రోడ్డు నుండి గంగమ్మ గుడి వద్దకు బ్రిడ్జి ఏర్పాటుకు ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, నరాల శేఖర్, సిరిగిరి చందు, అన్నారం ఉమా శ్రీనివాస్,



వేములవాడ మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షులు పంపరి శంకరయ్య, కార్యదర్శి కూర ఎల్లయ్య, ఉపాధ్యక్షులు కూర లక్ష్మణ్, డైరెక్టర్లు పంపరి దేవయ్య, పంపరి శివ, పంపరి గోపాల్, కూర చందు, కూర అనిల్, కూర అంజయ్య పాల్గొన్నారు.

# మిల్లర్లతో బిఆర్ఎస్ ప్రభుత్వం కుమ్మక్కు



**చందుర్తి, ప్రభాతవార్త :**
మిల్లర్లతో బిఆర్ఎస్ ప్రభుత్వం కుమ్మక్కైందని బిఎస్పీ నాయకులు అన్నారు. మంగళవారం నాయకులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. నెలరోజుల క్రితం మార్కెట్ యార్డులోకి వరి ధాన్యాన్ని తీసుకురావడం జరిగిందని, నెల రోజులు గడుస్తున్నా వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యమేనని మండిపడ్డారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వరిధాన్యం బస్తాలు తడవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రాజ్యం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇంకా రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించినావని దేశాన్ని పాలించడానికి వెళుతున్నావని కేసిఆర్‌ను ప్రశ్నించారు. మార్కెట్ యార్డులో కనీసం రైతులకు కనీస వసతులు కల్పించకపోవడం స్థానిక మార్కెట్ యార్డు కమిటీ నిర్లక్ష్యం అన్నారు. ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి లారీలను పంపకపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రైతుల కష్టాలు ఎమ్మెల్యేకు పట్టడం లేదని, ఎమ్మెల్యే దత్తత గ్రామమైన రుద్రంగిలో ఇలా జరిగితే మరి మిగతా గ్రామాల పరిస్థితి ఏమిటని ఎద్దేవా చేశారు. గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి నివేదికలు పంపినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న ఆర్థికసాయం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇది రైతుల ప్రభుత్వం కాదని మిల్లర్లతో కుమ మ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్న ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ఇంచార్జి కట్కూరి శంకర్, జిల్లా కార్యదర్శి దర్శనం గంగాధర్, వేములవాడ నియోజకవర్గ కోశాధికారి దయ్యాల ఉదయ్, మండల ప్రధాన కార్యదర్శి దేశవేని భూమేశ్, మండల కోశాధికారి సుంచు అనిల్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్, సెక్టార్ కార్యదర్శి పోసు తిరుపతి, నాయకులు కట్కూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త :**
మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయం ముందు కేక్ కట్ చేసి యాచకులకు పండ్లు, చీరలను పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. శ్రీధర్‌బాబు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని మరిన్ని ఉన్నతమైన పదవులు అనుభవించాలని రాజరాజేశ్వరస్వామివారిని వేడుకున్నారు. శ్రీధర్‌బాబు కర్ణాటక ఇంచార్జిగా ఉండి అక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంతో వారిది కీలక పాత్ర ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు సంగ స్వామి యాదవ్, కూరగాయల కొమురయ్య, ముడికె చంద్రశేఖర్, పాత సత్యలక్ష్మి, భీమ్‌రాజ్ కనకరాజు, నాగుల విష్ణు, పోతుగంటి వెంకన్న, మెండె రాజు, గరిపెల్లి శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని

**- మల్యాలలో రైతుల రాస్తారోకో- ధర్నా**



**చందుర్తి, ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు రాస్తారోకో ధర్నా చేపట్టారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ట్రాఫిక్ జామ్ అయింది. చందుర్తి ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా కలెక్టర్ రావాలంటూ రైతులు బైఠాయించారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యం వలన నష్టపోయామని, ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే వేగవంతం చేయాలని కోరారు. అధికారులు లారీల కొరత సాకు పేరుతో 10 రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిపివేశారని, అలాగే క్వింటాల్‌కు తరుగు పేరిట కోతలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఎస్ఐ రమేష్ జోక్యం చేసుకొని ధాన్యం తరలింపుకు లారీలు పంపిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, ఈసరి శ్రీనివాస్, గొర్రె నందు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఎవరి కోసం దశాబ్ది ఉత్సవ ఆర్భాటాలు

**- సిపిఐఎంఎల్ ప్రజా పంథా**

**కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించ తలపెట్టిన దశాబ్ది ఉత్సవ ఆర్భాటాలు ఎవరి కోసమని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ విమర్శించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేయడానికి, వివిధ కార్యక్రమాలు తలపెట్టి, అందుకు తగిన బడ్జెట్ కూడా కేటాయించిందని అన్నారు. కానీ గత రెండు నెలలుగా రైతులు ఐకెపి సెంటర్లలో ధాన్యం పోసి ఉంచితే, గోనె సంచులు లేవని, లారీలు రావట్లేదని ధాన్యం కొనుగోళ్లు నిలిపి వేశారని అన్నారు. కొత్త ఆసరా పెన్షన్‌లు ఊసే లేవని, ఉద్యోగులకు జీతాలు లేవని, ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని, ఇవన్నీ ప్రభుత్వం కళ్లకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. డిమాండ్ల సాధన కోసం సిపిఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర 7వ మహాసభ జూన్ 2 నుంచి 12 వరకు తెలంగాణ ప్రజల ఆకాంక్ష ల దీక్షా దివాస్ జరపాలని పిలుపునిచ్చారు. అన్ని మండలాల్లో, గ్రామాల్లో దీక్షలు, ప్రదర్శనలు నిర్వహించాలని, ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యులై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు తదితరులున్నారు.

## మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**పాలకుర్తి, ప్రభాతవార్త.**
మండలంలోని జిడినగర్‌లో సర్పంచ్ సూర సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే, ఎఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందని సూర సమ్మయ్య ఆశా భావం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి పంచారు. అనంతరం బసంతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి శంకర్‌తోపాటు కన్నాల గ్రామ శాఖ అధ్యక్షుడు బూతగడ్డల రమేష్, జిడినగర్ ఉప సర్పంచ్ రడపాక వసంత, బామ్లానాయక్ తండాకు చెందిన మాజీ ఉప సర్పంచ్ బదావత్ జ్యోతి శంకర్‌తోపాటు కలవేని శ్రీనివాస్, పోలు వెంకటస్వామి, సంపంగి కుమార్, కాల్వ తిరుపతి, దాడి పోచమల్లు, వేల్పుల రాజ్‌కుమార్, తోట ప్రసాద్, చిలగాని రాజేశం తదితరులున్నారు.



# వడ్ల కొనుగోలు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ రాస్తారోకో

**- దళిత మండల అధ్యక్షుడిపై పోలీసుల దౌర్జన్యం**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

వడ్ల కొనుగోలు సమస్యలపై, అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యంలో తరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉద్రిక్తత తోపులాట చోటు చేసుకుంది. రైతులకు మద్ధతుగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు జాప్యం జరుగుతోందని, తరుగు పేరుతో, అకాల వర్షాలతో నష్టపోయిన పంటకు నష్టపరిహారం రాక నానా రాక నానా తిప్పలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడం లేదని, కొన్ని చోట్ల వడ్లు తెచ్చాక నెల రోజులకు గాని ఈ కొనుగోలు చేయడం లేదని, చివరకు రైతులు రోజుల తరబడి ఎదురు చూసాక తూకం పెడుతున్న తాలు, తరుగు పేరుతో మిల్లర్లు దోచుకుంటున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతులను పట్టించుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని, నియోజక వర్గానికి ఎమ్మెల్యే ఉండి ఏం లాభం రైతులకు న్యాయం చేయలేని ఎమ్మెల్యే మనకు అవసరమా అని అన్నారు. దాదాపు రెండు నెలలు అయినా 50శాతం వడ్లు కొనుగోలు చేయలేదని అన్నారు. రైతులను పట్టించుకోవాలనే సోయి లేకుండా, ట్రక్ షీట్స్ ఇవ్వకుండా రైతులను నానా గోసలు పెడుతున్నారని అన్నారు. పౌరసరఫరాల శాఖ చైర్మన్ రవీందర్ సింగ్ పెద్దపల్లికి వచ్చి రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఇబ్బందులు రాకుండా చూస్తామని, ప్రతి గింజ కొనుగోలు చేశ్తామని, రైతులకు వెంటనే ట్రక్ షీట్ అందించాలని చెప్పాక కూడా అమలు కావడం లేదని మండిపడ్డారు. గాలి మాటలు చెబుతూ రైతులను మభ్య పెడుతున్నారని అన్నారు. ప్రతి గింజ కొనుగోలు చేసేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

రైతుల పక్షాన ధర్నా చేస్తుంటే పోలీసులు ధర్నా కార్యక్రమానికి అడ్డుపడి ఒక దళిత బిడ్డ, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్‌పై దురుసుగా ప్రవర్తించి, తన చొక్కాను చింపి దాడి చేసిన దాన్ని రైతులపై దాడిగా పరిగణిస్తున్నామని అన్నారు. పోలీసులు దాసరి మనోహర్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో మా పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, అప్పుడు మీరు ఈ రోజు చేసిన పనికి తగిన గుణపాఠం చెబుతామని, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధికార దాహంతో రైతులను మోసం చేస్తున్నారని, రైతుల ధాన్యం సకాలంలో కొనుగోలు చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

# ముస్తాబాద్ మండలంలో ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- కార్మికులకు అండగా - సిఐటియు జెండా**

**- కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి**

**- సిఐటియు మండల అధ్యక్షుడు బిక్షపతి పిలుపు**



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

కార్మికుల హక్కుల పోరాట సంఘం ఐక్య ఉద్యమాల సారథి సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్) 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సిఐటియు ముస్తాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో సిఐటియు హమాలీ కార్మికుడు యాదగిరి చేతుల మీదుగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ 1970 మే 30వ తేదీన ఐక్యత, పోరాటం అనే నినాదంతో కార్మిక వర్గాన్ని దోపిడీ నుంచి రక్షించడం కోసం, దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో సిఐటియు ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు గత 53 సంవత్సరాల కాలంగా దేశంలోని అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తున్న ఏకైక సంఘం సిఐటియు అని అన్నారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని, కార్మిక సంఘాలను ఎప్పటికప్పుడు ఐక్యం చేస్తూ పోరాటాలు, ఉద్యమాలు చేపడుతూ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ముస్తాబాద్ మండలంలో కూడా వివిధ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియుగా అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో కూడా మండలంలోని అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని, మండలంలోని కార్మిక వర్గ ప్రజలందరికీ ఎల్లప్పుడూ సిఐటియు జెండా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు బిక్షపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, జిల్లా కమిటీ సభ్యులు నర్సింహులు, హమాలీ సంఘం, భవన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులున్నారు.

# ఉద్యమంలా సంబురాలను నిర్వహించాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

తెలంగాణ ఉద్యమాన్ని నిర్వహించినంత ఉత్సాహంగా, పట్టుదలగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం ఆయన పాలకుర్తి రైతు వేదికలో దశాబ్ది ఉత్సవాలపై ఎంపిడిఓ లలిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమే హద్దుగా నిర్వహించడం జరిగిందని, అదే ఉత్సాహం, అదే ఊపుతో 20 రోజుల పాటు సంబురాలను నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యు లను చేయాలని ఆయన సూచించారు. మండలంలో కార్యక్రమం ఏమాత్రం వన్నె తగ్గిన, సమన్వయం కొరబడిన అధికారులు దానికి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. 20 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో తాను హాజరవుతానని, క్లస్టర్ల వారిగా కార్యక్రమాల సునిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రోజుకో



కార్యక్రమం ఉంటుంది కాబట్టి ఆయా శాఖల అధికారులు దాన్ని సమన్వయం చేసుకొని ప్రజలను భాగస్వామ్యులను చేసి ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో సాధించిన ఘనతను అందరికీ వివరించాలని కోరుకంటి చందర్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో షబ్బీర్ పాషా, సర్పంచ్‌లు కట్టెకోల వేణుగోపాల్ రావు, దుర్గం జగన్, కోంద్ర చందర్, ఎంపిటిసి కుమార్ హాజరయ్యారు.

## ప్రణాళిక ప్రకారం రోజువారీ కార్యక్రమాలు నిర్వహించి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ప్రణాళిక ప్రకారం రోజూ వారీ కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపనక్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి రోజూ నిర్వహించే కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రతి కార్యక్రమంతోపాటు, ప్రతీ కార్యక్రమంతోపాటు ప్రత్యేకంగా జూన్ 3న రైతు దినోత్సవం, జూన్ 7న సాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 54 రైతుల వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించాలని, ఎంపిడిఓ, ఎంపీవో, తహశీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. రైతు వేదిక క్లస్టర్ పరిధిలో ఉన్న 3, 4 గ్రామాల నుంచి రైతులను ట్రాక్టర్, ఎడ్ల బండ్లతో ర్యాలీలాగా ఉదయం 10గంటల లోపు రైతు వేదికలను చేరుకోవాలని సూచించారు. రైతు బంధు సమితి సభ్యులతో సమన్వయం చేసుకుంటూ రైతులను సమకరించాలని సూచించారు. జూన్ 7న సాగునీటి దినోత్సవం సందర్భంగా నియోజక వర్గపరిధిలో వేడుకలు నిర్వహించాలని చెప్పారు. 8న ఊరూరచెరువుల పండుగ కోసం ప్రజాప్రతినిధులను సంప్రదించి ప్రతి గ్రామంలో పెద్ద చెరువు ఎంపిక చేయాలని, చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, డిఆర్‌డిఓ శ్రీధర్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, పిఓ చంద్రమౌళి, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల సమీక్ష సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, నృత్య కళాకారులతో జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, పర్సనల్ డిజిఎం లక్ష్మినారాయణ, డిజిఎం క్వాలిటీ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, శ్రావణ్కుమార్, కో ఆర్డినేటర్లు మేడి తిరుపతి, నగునూరి రవి కుమార్, డ్యాన్స్ మాస్టర్స్ సందీప్, విజయ్ దేవా తదితరులున్నారు.



## ఇంపాక్ట్‌లో ప్రతిభ చూపించిన అంకం రవి

గొల్లపల్లి,(ప్రభాతవార్త) :

ప్రముఖ ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస వ్యక్తిత్వ వికాస నైపుణ్యంలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన అంకం రవి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇంపాక్ట్ కోరు మెంబర్స్ చేతుల మీదుగా సర్టిఫికేట్ ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది.గత నెల రోజుల పాటు ఆన్లైన్,2 రోజుల ఆఫ్‌లైన్ ట్రైనింగ్ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు ఇంపాక్ట్ ఫౌండేషన్‌లో నైపుణ్యత గల శిక్షణ ఇవ్వగా అత్యున్నత ప్రతిభ కనబర్చిన 60 మందికి ఆదివారం రోజున కరీంనగర్‌లో తారక హోటల్‌లో పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న అంకం రవి మాట్లాడుతూ శిక్షణలో తనకు అన్ని



విధాలుగా సహకరించిన మెంటర్స్ వెంకట్రావుకి అని మేడంకి,పిన్నం రవికి,గీత మేడంకి,నాకు సహకరించిన ఇంపాక్ట్ ఫ్యామిలీ మెంబర్స్‌కు తన కృతజ్ఞతలు తెలిపారు.

## పక్కా సమాచారంతోనే గల్ఫ్ దేశాలకు వెళ్ళాలి

మెట్‌పల్లి రూరల్ - (ప్రభాతవార్త) :

పక్కా సమాచారం పొందిన తరువాతే గల్ఫ్ దేశాలకు పయాణించాలని తెలుపుతూ మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గల్ఫ్ కార్మికులకు గల్ఫ్ జెఏసి చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ సరియైన సమాచారంతో తప్పులు లేకుండా పాస్‌పోర్టు పొంది పనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే గల్ఫ్ దేశాలకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిషన్‌గౌడ్, గోపి, రవిగౌడ్, కిరణ్, గణేష్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు లేనిదే రాజ్యం లేదు

గోదావరిఖని, (ప్రభాతవార్త)

### - మహాధర్నాకు తరలిన కమలనాథులు

### - విజయవంతమైన భాజాపా ఛలో కలెక్టరేట్

రైతు లేనిదే రాజ్యం లేదు. ఎద్దు ఏడ్చిన ఎవుసం-రైతు ఏడ్చిన రాజ్యం ఏ చరిత్రలోనూ ముందుకు పోలేదు. ఆ రాజ్యం అక్కడితోనే ఆగిపోతుంది. రైతులను అనేక ఇబ్బందులు పెడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి టిఆర్ఎస్-బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కూడా అదే కోవలోకి వస్తారని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య అన్నారు. ఇటీవల కాలంలో అకాల వర్షాలు కురిసి రైతాంగం జీవితాలు అతలాకుతలం అయ్యాయని ఆయన ఆవేశంగా అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి గోదావరిఖని నుంచి ఆయన బిజెపి నాయకులతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన వార్త విలేఖరితో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా కురిసిన అకాల వర్షాల వల్ల రైతుల జీవితాలు అతలాకుతలం చేసిందని అన్నారు. తమ




పార్టీ రైతులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అకాల వర్షాలతో రైతుల ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ప్రభుత్వం ఇప్పుడు ఆదుకోకుంటే మరి ఎప్పుడు ఆదుకుంటారని ఆయన ప్రశ్నించారు. అందుకే రైతుల నిరసనలు స్వయంగా చూడాలని కలెక్టర్‌ను కోరుతూ ఈ ధర్నా కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రేణుక ఎల్లమ్మతల్లి ప్రజలను చల్లగా చూడు

### -వెల్దిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ పట్నాలు

మానకొండూర్, (ప్రభాతవార్త) :

మండలంలోని వెల్ది గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పట్నాలు బోనాలు పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. రేణుక ఎల్లమ్మకు ముందుగా పోచమ్మతల్లికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. గ్రామంలోని అన్నివర్గాల ప్రజలు ఎల్లమ్మతల్లికి బోనం చేపట్టి డప్పు చప్పుళ్లతో మహిళలు ర్యాలీగా దేవాలయంకు చేరుకున్నారు. రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పించి పాడిపంటలు పశువులు ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా చూడు తల్లీ అంటూ ప్రజలు ఎల్లమ్మతల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్, ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్, గ్రామ గౌడసంఘం అధ్యక్షుడు బత్తిని కనకయ్యగౌడ్, వార్డు సభ్యులు, గౌడ సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ లో ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

రామగిరికమాన్‌పూర్)-(ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు కుమారుడిగా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి తండ్రి బాటలో పయనిస్తూ వారి ఆశయసాధనలో భాగంగా తండ్రి చెప్పిన మాటలను స్మరించుకుంటు ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి ప్రజాశ్రేయస్సు కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి మంథని ప్రజల సేవకు పరిమితమైన నాయకుడు శ్రీధర్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేము ఫేమస్ చిత్రంలో రాగంపేట డప్పు కళాకారులు

చొప్పదండి (ప్రభాతవార్త):

మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన పలువురు డప్పు కళాకారులు అనే చలనచిత్రంలో పాల్గొని డప్పుప్రతిభను కనబర్చారు. ఈ మేరకు గంగాధర మండలంలోని తాడిజెర్రి గ్రామంలో మేము ఫేమస్ చిత్రం షూటింగ్ నిర్వహించి ఈ శుక్రవారం చిత్రాన్ని విడుదల చేశారు. ఈ చిత్రంలో ముఖ్యపాత్ర గోరేటి వెంకన్న, హీరోగా సుమంత్ ప్రభాస్ వీరితోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన డప్పు కళాకారులు నటించారు. రాగంపేట గ్రామానికి చెందిన సీనియర్ డప్పు,సింగర్ కళాకారుడు గసికంటి కుమార్ పాల్గొన్నారు. ఆయన ఎన్నో వేదికలలో ప్రదర్శనలు ఇచ్చి ప్రజల అభిమానాన్ని పొందిన గోరెటి వెంకన్న చేతులమీదుగా ప్రశంసలు అందుకున్నారు.గ్రామానికి చెందిన గుమ్మడి జలపతి, మచ్చ బాబు, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రమేష్, గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన దాసరి



భాస్కర్, రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ రమేష్ ఈ సినిమాలో పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికి అందరూ సహకరించాలి

చొప్పదండి (ప్రభాతవార్త):



దళితుల అభ్యున్నతికి సమాజంలోని అన్ని సామాజిక వర్గాలు సహకరించాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. దళితులు విద్యావంతులైతే అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ గుంటరవి అధ్యక్షతన నిర్వహించగా నాయబ్ తహసీల్దార్ కళావతి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ్‌కుమార్, ఎఎస్ఐ రాజయ్య, గ్రామ కార్యదర్శి కిషోర్, వైద్యశాఖ సిబ్బంది పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ సెంటర్ ఏర్పాటు

చొప్పదండి (ప్రభాతవార్త):

ప్రభుత్వ ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన రెడ్యూస్, రియూజ్, రిసైకిల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని 14 వార్డులలోని ప్రజలు తమవద్ద నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ పాత సమాన్లు, పాత బట్టలు, పాత వస్తువులు, ప్లాస్టిక్ సీసాలు, ఇతర వస్తువులను సేకరించేందుకు గాను ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇండ్లల్లో ఉండే పనికిరాని వస్తువులు, నిరుపయోగంగా ఉన్న వాటిని స్వచ్ఛందంగా తీసుకువచ్చి ప్రజలు ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో అందజేయాలని కోరారు. డోనేట్ చేసిన వస్తువులు ఉపయోగములో లేనివి సోషల్ ఆర్గనైజేషన్ ఎన్‌జిఒ స్వచ్ఛంద సంస్థ ల ద్వారా అందజేస్తామని తెలిపారు. పాత బట్టలు, పాత పుస్తకాలు ఆడుకోని ఆట వస్తువులు ఈ సెంటర్‌లో అందజేయాలని కోరారు.



## రెండోవిడత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన

రామగిరి-(ప్రభాతవార్త




రామగిరి మండలం లొంక కేసారం గ్రామపంచాయతి కార్యాలయ ఆవరణలో మంగళవారం కంటివెలుగు శిబిరాన్ని లొంకకేసారం సర్పంచ్ ఎండి. మంజూర్,ఎంపిపి ఆరెల్లి దేవక్కతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటివెలుగు శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కంటివెలుగు శిబిరంలో ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 02-06-23వ తేది వరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడునని కావునా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒడేలు,వైద్యులు ఎం.విజయ్ కుమార్,సిహెచ్.వంశీ కృష్ణ,డిఈఒ.వెంకటేష్,ఏఎన్ఎంలు తారా,తిరుమల,ఆశా వర్కర్లు శ్యామల,స్వప్న,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ మాజీ మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే, ఎఐసిసి కార్యదర్శి, కర్ణాటక కాంగ్రెస్ ఇంచార్జి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పుట్టినరోజు సందర్భంగా టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్ర నారాయణ, యూత్ నాయకులు ముద్దం ప్రశాంత్, గద్దల భరత్, రాజ్, కోరె



రాజు, అనిల్, ముజిద్, విశ్వ, జగదీష్, సమీర్, గోని, ఎండి అన్వర్, చౌదరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు డబ్బులను వెంటనే చెల్లించాలి

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ప్రాథమిక సహకార సంఘాలు, ఐకెపి ద్వారా కొనుగోలు చేసిన వరిధాన్యం డబ్బులను వెంటనే రైతులకు చెల్లించాలని బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వెంపేట గ్రామంలో తడిసిన ధాన్యంను ఆయన పరిశీలించారు. ఈమేరకు మహేందర్‌రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తడిసిన ధాన్యంను కూడా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన తర్వాత 48గం.లలో డబ్బులు చెల్లిస్తామన్న ప్రభుత్వం 15రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు చెల్లించకపోవడం దారుణమని తెలిపారు. ఖరీఫ్ సీజన్ వస్తున్న తరుణంలో రైతులు వారికి సరిపడా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి కాబట్టి తక్షణమే ప్రభుత్వం డబ్బులు చెల్లించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఇప్పటికే నాలుగు ఐదు కిలోల పేరిట తరుగు ఒక సంచికి రైతుల నుండి దోచుకుంటున్నారాని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వెంపేట ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రాజరెడ్డి, రైతు నాయకులు లింగారెడ్డి, మల్లయ్య, రామకృష్ణ, మామిడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్ళు అసంపూర్తి

## -కొనుగోళ్ళ అంసపూర్తి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

## -తెలంగాణ రాష్ట్ర రైతు ఐక్యవేదిక

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికి వరిధాన్యం కొనుగోళ్ళను పూర్తి చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పేర్ నర్సారెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి ఆరోపించారు. మెట్‌పల్లి మండలంలోని వెంపేట, చింతలపేట గ్రామాల్లో మంగళవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మామిడి నారాయణరెడ్డి సందర్శించారు. కాగా మంగళవారం తెల్లవారు జామున కురిసిన అకాల వర్షానికి తడిసిన వరిధాన్యంను ఆయన పరిశీలించారు. ఈమేరకు నారాయణరెడ్డి మాట్లాడుతూ తడిసిన వరిధాన్యాన్ని ఎలాంటి అంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరిధాన్యం కొనుగోళ్ళలో తీవ్ర జాప్యం చేస్తుండడంతో గన్ని బ్యాగులతో పాటు లారీలను సకాలంలో సమకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యమైందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు తరుగు పేరిట రైస్ మిల్లర్లు దోచుకుంటున్నప్పటికి రాష్ట్ర



ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణమే వరిధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. కొనుగోలు చేసిన వరిధాన్యం డబ్బులను ఏలాంటి జాప్యం లేకుండా తక్షణమే రైతుల అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులు గురిజెల రాజరెడ్డి, ముసుగు శంకర్‌రెడ్డి, వెల్మల రాజరెడ్డి, అల్లూరి రాజరెడ్డి, రఘు, ఎడపెల్లి లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర ఆలయంలో నిత్య హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
సోమవారం నుండి మూడు రోజుల పాటు త్రయాహ్నిక ఏకకుండాత్మిక వార్షిక చతుర్థ వార్షిక మహోత్సవంను పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయకమిటి ఆధ్వర్యంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్య హోమం ప్రత్యేక పూజలను వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా జరిపారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా నేడు శ్రీనివాస కళ్యాణం వైభవంగా నిర్వహించబడుతుందని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామి పద్మావతిల అనుగ్రహం పొందాలని ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మెన్ మహాజన్ నర్సింలు, మంచాల రవీందర్, దొంతుల రాజ్‌కుమార్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# 1992-93బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మల్లాపూర్ - ప్రభాతవార్త :
విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికి మరువలేనిదని పలువురు పదవ తరగతి విద్యార్థులు తెలిపారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 30సం.ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడుతామంటూ తీర్మానాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం



పక్కన పెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొని గీతాలాపాన చేస్తూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఆత్మీయ కలయికకు కృషి చేసిన వెంపేట్ నర్సారెడ్డి, సూతరి కృష్ణమ్మ, కొటగిరి ఆనంద్‌గౌడ్, మానల శ్రీనివాస్, పెంటపర్తి అశోక్, పుంద్ర తిరుపతి, తదితరులను తోటి విద్యార్థులు అభినందించారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తా

## -ఇబ్రహీంపట్నం జడ్పిటిసి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
మండలంలోని డబ్బా గ్రామంలో డ్రైనేజి నిర్మాణానికి, పుప్పాల సంఘ భవన నిర్మాణానికి జడ్పిటిసి కంఠం భారతి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇట్టి నిర్మాణాలు జిల్లా పరిషత్ నుండి మంజూరైన రూ. 6లక్షలతో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అభివద్ధి పనులు చేపట్టడానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎంతో సహకారం అందిస్తున్నారాని ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, ఉపసర్పంచ్ కోటి దేవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కంఠం రమేష్, పుప్పాల రమేష్, సింగిల్ విండో చైర్మెన్ అశోక్‌గౌడ్, గోపి రాజేంధర్, పుప్పాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణంలోని అన్ని వార్డులలో త్వరితగతిన అభివృద్ధి పనులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజంవ్వగా 16వ వార్డు కౌన్సిలర్ ఆర్మూర్ పోచయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు అందించాలని, కార్మికులకు అవసరమగు బ్లౌజ్‌లు, షూలు, సబ్బులు, నూనెలు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే 25వ వార్డు కౌన్సిలర్ మర్రి సహదేవ్ మాట్లాడుతూ పట్టణంలోని మహాలక్ష్మి ఆలయం పురాతన స్థితికి చేరుకుందని ఆలయ మరమ్మత్తులకై నిధులు కేటాయించాలని కోరారు. అలాగే 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా మాట్లాడుతూ వార్డులో పెద్ద డ్రైనేజి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 13వ వార్డు కౌన్సిలర్ బాల ముత్యమ్మ మాట్లాడుతూ బాలకృష్ణ నగర్‌లో రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి



చేయాలని కోరారు. అనంతరం మెట్‌పల్లి మున్సిపాలిటి టిఎంసి గా విధులు నిర్వర్తించిన రాజయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు రూ. 18వేలను, మెప్మా సిబ్బంది, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో రూ. 5వేలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రాజయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే ఇట్టి సమావేశంలో ప్రవేశపెట్టి 19అంశాల ఎజెండాను వైస్‌చైర్మెన్ తో సహ కౌన్సిల్ సభ్యులందరూ ఆమోదించారు. ఈ సమావేశంలో కమీషనర్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**మున్సిపల్ సాధారణ సమావేశం**

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో 22అంశాలను ప్రవేశపెట్టగా సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హ్యాండ్ బోర్, వాటర్ పైప్‌లైన్ లీకేజీ మెటిరియల్ రూ. 10లక్షలు, మంచి నీటి సరఫరా లీకేజీలో నీటిని తొలగించుటకు దివాటరింగ్ మిషన్, రోడ్ కట్టింగ్ డ్రిల్లింగ్ మిషన్‌లకు రూ. 1.50లక్షలు, కంచరకుంట స్లుయిస్ వాల్వ్ నుండి కిషన్‌రావుపల్లెకు వెళ్లే కాలువలో మట్టి పూడిక తీయుటకు రూ. 2లక్షలు, ప్రభుత్వ ఆస్పత్రి గేట్ ఎదురుగా జూనియర్ కళాశాల గ్రౌండ్ ముందు స్లాబ్, కల్వర్టు ఏర్పాటుకు రూ. 5లక్షలు, బక్రీద్ సందర్భంగా ఏర్పాట్లకు రూ. లక్ష, హరితహారంలో భాగంగా మొక్కలను పెంచుటకు పెద్ద సైజ్ బ్యాగ్‌లలో మొక్కలు మార్చుటకు రూ. 5లక్షలు, పారిశుద్ధ్యనిర్వాహణ సున్నం కొనుగోలుకు రూ. లక్ష, పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం పెంచిన గౌరవ వేతనం రూ. వెయ్యి చెల్లించుటకు, ఇతర పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ ఎండి.అయాజ్, డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మీ, టీపీఓ ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జేఏఓ శివ, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినీ గీచిన చిత్రానికి ఎమ్మెల్యే ఫిదా

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన అల్లె హర్షిత అనే విద్యార్థినీ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముఖచిత్రాన్ని పెన్సిల్ సహాయంతో గీచింది. అట్టి చిత్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యేకు క్యాంపు కార్యాలయంలో బహుకరించగా, ఆ విద్యార్థినీ గీచిన చిత్రానికి ఫిదా అయ్యారు. అద్భుతమైన ప్రతిభ ఉన్న విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని, విద్యార్థినీ హర్షితకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. అనంతరం విద్యార్థినీని అభినందించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, విద్యార్థినీ తల్లిదండ్రులు అల్లె సతీష్, కావ్యశ్రీ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, నాయకులు గుడ్ల మనోహర్, జిందం లక్ష్మీనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మెన్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ పనుల్లో ఆగిన కూలీ గుండె

**-విషాదంలో కుటుంబ సభ్యులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తుండగా, ఉపాధి కూలీ గుండె పోటుతో మృతు చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మలవెని చంద్రయ్య(55)అనే ఉపాధి కూలీ గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామంలో అల్లం తోట బోర్ వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులకు ఎప్పటిలాగే చంద్రయ్య కూలీగా వెళ్లాడు. పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కింద పడిపోవడంతో పక్కనే ఉన్న కూలీలు లేపే ప్రయత్నచేసే సరికే మృతి చెందాడు. మృతినికి భాదర్య భాగ్య,కొడుకులు భాస్కర్, సాయిలు ఉన్నారు. పేదిరికంలో ఉన్న కుటుంబానికి ఇంటి పెద్ద కొల్పోవడంతో ఆ కుటుంబం వీధిన పడకుండా ప్రభుత్వం అదుకోవాలని సర్పంచ్ గున్నాల అరుణ లక్ష్మన్ కోరారు.

# ఎట్టకేలకు ప్రభాతవార్త కథనానికి స్పందన

**రోడ్డు మరామ్మత్తు పనులు ప్రారంభం**

చిగురుమామిడి, ప్రభాతవార్త


వార్త
ఈ రోడ్డుపై నిత్య ప్రమాదాలు తప్పవా ?

చిగురుమామిడి మండలం సుందరగిరి నుండి కొండాపూర్ మీదుగా హుస్నాబాద్‌కు వెళ్ళే ప్రధాన రహదారి అనేక గుంతలతో ప్రమాదాలకు నెలవుగా మారింది. రాత్రి పూట ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందేనని వాహనదారులు జంకుతున్న వైనం పై ప్రభాతవార్త పలు కథనాలు రాసిన విషయం తెలిసిందే. ఇటీవల రాసిన ఈ రోడ్డుపై నిత్య ప్రమాదాలు తప్పవా ? అనే వార్త కథనానికి స్పందించిన కొండాపూర్ గ్రామ సర్పంచ్ పెద్దపల్లి భవాని-అరుణ్‌కుమార్ రోడ్డు సమస్యను ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆర్‌అండ్‌బీ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి రోడ్డు మరామ్మత్తు పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిసింది. గత రెండు రోజుల నుండి రోడ్డు మరామ్మత్తు పనులు కూడా ప్రారంభం అవడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల నుండి ఎదిరి చూస్తున్న చిగురుమామిడి మండల ప్రజలకు రోడ్డు మరామ్మత్తు పనులు ప్రారంభం అనే విషయం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ప్రభాతవార్తతో అంటున్నారు. తాత్కాలిక మరామ్మత్తు కాకుండా శాశ్వత నాణ్యతతో కూడిన మరామ్మత్తు పనులు చేయాలని, ఈ రోడ్డుపై హెవీ లోడ్‌తో వెళ్ళే బండ రాళ్ళ వాహనాలకు కూడా కళ్ళెం వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. బండ రాళ్ళతో వెళ్ళే లారీలతో కూడా ప్రమాదాలు పొంచి ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే హుస్నాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో బండరాయిని తీసుకువెళ్తున్న లారీ అదుపు తప్పి బండ రాయి రోడ్డు పక్కన పడిన విషయం తెలిసిందే. ఇప్పటికి రోడ్డు పక్కన బండరాయి అదే విధంగా ఉన్నది.



## ఘనంగా శ్రీదుర్గా దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కళాశాల గ్రౌండ్ వద్ద గల శ్రీదుర్గా దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, విశిష్ట హారతి, హోమాలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్, కౌన్సిలర్ పెండెం గణేష్, పాత్రికేయులు ముక్కెర శేఖర్, శికారి రామకృష్ణ, అల్లె రాము, పిల్లల వైద్య నిపుణులు మిట్టపల్లి రాజేష్, నడికట్ల సంతోష్, మధుశ్రీ, కొక్కుల నడపి గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలో మంథిని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీధర్‌బాబు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు షెక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కలర్ బెల్ట్స్ ప్రధానోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులోని పెద్దమ్మ ఆలయం వద్ద కోరుట్ల తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు కలర్ బెల్ట్ ఆఫ్ గ్రేడింగ్ టెస్ట్స్, బెల్టులు, సర్టిఫికేట్స్‌లను తెలంగాణ రాష్ట్ర తైకా ండో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సంతోష్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జగితా ్యల జిల్లా తైకా ్వండో అసోసియేషన్ అధ్యక్షుడు కోల గంగారావు మాట్లాడుతూ తైకా ్వండో మార్షల్ ఆర్ట్స్ అనునది ప్రత్యేకమైన యుద్ధ విద్యయని, ఈ విద్యతో భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార ్యక్రమంలో మాస్టర్స్ రాహుల్, ఫౌజల్, అదిత్, నిర్వాహకులు నావనంది రమేష్‌లు పాల్గొన్నారు.

## భూమిని రక్షించాలంటూ వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో విలీనమైన గ్రామమైన యెఖీన్‌పూర్ గ్రామానికి చెందిన దళిత కుటుంబాల సభ్యులు తమ భూమిని రక్షించాలని కోరుతూ కోరుట్ల ఆర్డీఓ వినోద్‌కుమార్, కోరుట్ల ఎస్సై సతీష్‌కుమార్‌లకు వినతిపత్రం అంజదేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన 4వందల దళితకుటుంబాలకు గత 30సంవత్సరాల క్రితం ప్రభుత్వం సర్వే నెంబర్ 444, 445/2/5లో పట్టాలు ఇచ్చారన్నారు. అట్టి భూముల్లో వర్షాదార పంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఈ నెల 27న సీపీఐ పార్టీకి చెందిన కొందరు మా భూములంటూ జెండాలు పాతి మా స్థలం ఆక్రమించుకోవడానికి చూస్తున్నారన్నారు. అట్టి సర్వే నెంబర్‌లోని భూములు ఎవరూ ఆక్రమించకుండా చూడాలని, కబ్జాకు ప్రయత్నం చేసిన వారిని చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దళిత సంఘ సభ్యులు పాల్గొన్నారు.